





శనివారం 26, అక్టోబర్ 2024 8 పేజీలు



# కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను తిలకించిన రాష్ట్ర గవర్నర్

**ఖమ్మం,సూర్య బ్యూరో :** ఖమ్మం జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై, వివిధ శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తూ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించి తిలకించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ కు చేరుకొన్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కలెక్టరేట్ ఆవరణలో ఫోటో ఎక్జిబిషన్, స్టాల్స్ లను సందర్శించి తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివిధ శాఖల ద్వారా ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ కు వివరించారు. పర్యాటక ప్రదేశాలపై సమాచార శాఖ, జిల్లా పర్యాటక శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గవర్నర్ పరిశీలించారు.

2లో






# అభివృద్ధి ఫలాలు నిరుపేదలకు అందాలి...

## ఆర్థిక అంతరాలు తొలగిపోవాలి : రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** అభివృద్ధి ఫలాలు నిజమైన నిరుపేదలకు అందినప్పుడు మాత్రమే వారి జీవితాల్లో వెలుగులు నింపగలుగుతామని రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. తొలుత జిల్లాకు వచ్చిన గవర్నర్‌కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్,అధికారులు స్వాగతం పలికారు.

4లో




అక్రమాలకు సహకారం

నిజాలు నిగ్గు తేలేనా- రైతుకు న్యాయం జరిగేనా?

ఆరోపణలు ఫుల్ - చర్యలు నిల్



# రైతు గోస కాసులపై ధ్యాస

## సెక్షన్ 51 ఎంక్వయిరీ చేయాలంటున్న రైతన్నలు

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘంలో గత ప్రభుత్వ హయాంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదుల పరంపర కొనసాగుతుంది.కుర్నవల్లి సొసైటీలో ప్రతి అంశంలోనూ సిబ్బందితో కలిసి చైర్మన్ అవినీతి,అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు అందుతున్నాయి.

2లో

# నిద్రావస్థలో వైద్యారోగ్యశాఖ









- ఏ ఒక్క చోటా సమయపాలన పాటించని ఏఎన్ఎంలు
- తాళాలు వేసి ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు
- విధుల పట్ల నిర్లక్ష్యం వహించి గతంలో నవజాత శిశువు మరణానికి కారణమైన ఏఎన్ఎంలు
- బయోమెట్రిక్ అటెండెన్స్‌కు మంగళం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు నిర్లక్ష్యపు రోగం పట్టుకున్నది. ఏమాత్రం సమయపాలన పాటించకుండా నిద్రావస్థలో తూగుతున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయత్రం 4 గంటల వరకు విధుల్లో ఉండాల్సిన సిబ్బంది, ఉదయం 11 గంటలైనా రావడం లేదన్న విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ' సూర్య ప్రతినిధి ' స్పెషల్ విజిట్ చేయగా, ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలకు సందర్శించగా, ఎక్కడా ఏ ఒక్క అధికారి కానీ.. సిబ్బంది కానీ.. 9 గంటలకు విధులకు రాకపోవడం గమనార్హం.

2లో

# నిద్రావస్థలో వైద్యారోగ్యశాఖ

మొదటి పేజీ తరువాయి

### మధ్యాహ్నమే దవాఖానాలకు తాళాలు




గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యసేవలు చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలు కు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కొక్కిరేణి ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పరిశీలించగా.. తాళం వేసి కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాల్సి ఉండగా.. ప్రతిరోజు మధ్యాహ్నమే తాళాలు వేసివెళ్లిపోతున్నారని స్థానికులు చెబుతున్నారు.

### అటకెక్కిన బయోమెట్రిక్ అటెండెన్స్

తెలంగాణ ప్రభుత్వంలో వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలనే ఉద్దేశంతో అన్ని పీహెచ్‌సీలు, యూపీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాల్లో బయోమెట్రిక్ హాజరును ప్రవేశపెట్టారు. దీన్ని పర్యవేక్షణ కోసం కలెక్టరేట్‌లో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఒకరిని నియమించారు. ప్రతి రోజూ డాక్టర్లు, ఇతర సిబ్బంది ఆసుపత్రికి చేరుకున్నాక బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉండేది. దాని ఆధారంగానే వారికి వేతనాలు సైతం ఇచ్చేవారు. కానీ.. కొన్ని నెలలుగా బయోమెట్రిక్ అటెండెన్స్ అటకెక్కింది. దీంతో వైద్యాధికారులు ఆడిందే ఆట, పాడిందే పాటగా సాగుతూ వస్తున్నది. వైద్యాధికారుల ఇష్టారాజ్యం గురించి డీఎంహెచ్‌వోకు తెలిసినా కూడా పట్టించుకోవడం లేదని తెలిసింది. బయోమెట్రిక్ హాజరుతో సంబంధం లేకుండా మ్యానువల్‌గా అందరికీ వేతనాలు ఇవ్వడం వెనుక మర్మమేమిటనేది తెలియాల్సి ఉంది. వైద్యాధికారుల నిర్లక్ష్యంతో వైద్యం కోసం వచ్చే జనాలు ప్రైవేటుకు తరలిపోతున్నారు. ముమ్మాటికీ ఇది వైద్యుల కారణంగానే జరుగుతున్నా.. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై జిల్లా వైద్య శాఖ అధికారిని వివరణ అడగగా మేము ఎంక్వయిరీ చేసి ఇకమీదట అలా జరగకుండా చూసుకుంటామని తెలిపారు.

## పోలవరం జనసేన ఎమ్మెల్యే బాలరాజును కలిసిన మండల అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు మండల కేంద్రంలో జరిగే ఒక శుభకార్యానికి శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రెహమాన్, మండల పార్టీ నాయకులు పట్టణానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలోనే మండలాలలో పంచాయతీలు వారికి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తద్వారా జిల్లా వ్యాప్తంగా పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని మండల అధ్యక్షుడు రెహమాన్ కు ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. ఈ దిశలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన పార్టీ సత్తా చాటాలని ఆయన అన్నారు. కలిసికట్టుగా పనిచేసే పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని మండల నాయకత్వానికి తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే జనసేన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బాలరాజు తెలిపినట్లు సమాచారం. జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం తెలంగాణలో జనసేన పార్టీ జెండా రెపరెపలాడాలని దానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రహమాన్ తో పాటు పట్టణ అధ్యక్షులు నాగేంద్ర నాయుడు, పార్టీ సభ్యులు సాయి షణ్ముఖ, గోపిశెట్టి శ్యామ్, శీలం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్‌ను తిలకించిన రాష్ట్ర గవర్నర్







మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని జాఫర్ బావి, ఖమ్మం ఖిల్లా, లకారం లేక్ సస్పెన్షన్ బ్రిడ్జి, వైరా లేక్, పాలేరు రిజర్వాయర్, బోటింగ్,నేలకొండపల్లి లోని బుద్ధ స్తూపం, జమలాపురం వేంకటేశ్వర స్వామి టెంపుల్, కూసుమంచి శివాలయం, కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ మొదలగు పర్యాటక ప్రదేశాల వివరాలను కలెక్టర్ వివరించారు. వ్యవసాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్ లో పంట రుణమాఫీ, డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగు, సేంద్రీయ వ్యవసాయం, హెల్త్ బెనిఫిట్స్ ఆఫ్ మిల్లెట్స్, ఆయిల్ పామ్ మొక్కల పెంపకం, రైతులకు కలిగే ప్రయోజనాలు తెలుపుతూ ప్రదర్శించిన వాటిని గవర్నర్ పరిశీలించి అభినందించారు. గాంధీనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వొకేషనల్ ట్రైనింగ్ శిక్షకులు, విద్యార్థినిలు తయారు చేసిన చేతి వృత్తులను, ఇందిరా మహిళా శక్తి వారి చాగంటి లావణ్య మిల్లెట్ స్నాక్స్, సంచార విజ్ఞాన శాస్త్ర ప్రయోగ శాల ప్రదర్శనను గవర్నర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు గోస కాసులపై ధ్యాస

మొదటి పేజీ తరువాయి

### భూమిలేని రైతులకు రుణం-మాఫీ

కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంలో రాజకీయ నాయకులు తమ స్వలాభాల కోసం సిబ్బందితో,కొంతమంది రెవిన్యూ అధికారులతో జతకట్టి నకిలీ పహానీలను సృష్టించడమే కాకుండా వాటిపై రుణాలను తీసుకుని కాచేయటమే కాకుండా రుణమాఫీ కూడా పొందారని రైతులు ఆరోపిస్తున్నారు.యిట్టి విషయాన్ని సొసైటీ పరిధిలోని కొంతమంది రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆధారాలతో ఫిర్యాదు చేయడమే కాకుండా, కలెక్టర్కు,జిల్లా సహకార సంఘం కార్యాలయానికి ఫిర్యాదు చేసిన నాటి ప్రభుత్వ పెద్దల సహకారంతో విచారణ జరగలేదని రైతులంటున్నారు.

### గేదెల రుణాలలోనూ..

సొసైటీ పరిధిలో పెద్ద మొత్తంలో అవినీతి గేదెల రుణాలలో జరిగిందనిరైతుల ఆరోపిస్తున్నారు. గేదెల రుణం సమయానికి మించి ఒకరోజు లేట్ అయిన రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అతిక మించిన పెనాల్టీ విధించి రైతుల కష్టాన్ని కాజేశారని రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీలో భాగంగా విడతలవారీగా నిధులు మంజూరు చేసిన సమయంలో గేదెల రుణం పేరుతో కొంత అమౌంట్ కట్ చేసుకుని, దానికి సంబంధించిన ఎటువంటి రసీదును ఇవ్వకపోవడంతో ముద్దునూరు గ్రామానికి చెందిన ఒక రైతు తన కుటుంబ సభ్యులు నలుగురు పేరు మీద కట్ చేసుకున్న అమౌంట్ రసీదు ఇవ్వకపోవడంతో ఇదేమిటని ప్రశ్నించడంతో ఇది ఎవరికీ చెప్పకు అని తిరిగి అమౌంట్ ఇచ్చారని రైతులు అంటున్నారు.ఇలా సొసైటీలో మాఫీ వచ్చిన ప్రతి రైతు డబ్బులు కట్ చేశారని రైతులు ఆరోపిస్తున్నారు.

### అంతుచిక్కని రైస్ మిల్

కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో నిర్మిస్తున్న రైస్ మిల్ వ్యవహారంలో గుత్తేదారు చైర్మన్ కావడంతో ఆది నుంచి ఆరోపణలే..రైస్ మిల్లు కోసం కొనుగోలు చేసిన భూమి విషయంలో,అక్రమ ఇసుక రవాణా విషయంలో,నాబార్డ్ నిధుల మంజూరు కోసం అనేక అక్రమాలకు పాల్పడినట్లు పెద్ద మొత్తంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి.గుత్తేదారుగా ఉన్న చైర్మన్ పదవి కాలం ముగియటానికి సమయం దగ్గర పడుతున్న రేకుల షెడ్డు మాత్రమే వేసి వదిలేశారని, సుమారు సంవత్సర కాలం నుంచి పనులు జరగట్లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

### ఖాళీ సంచులు-నల్ల పట్టాలు

ధాన్యం కొనుగోలు సమయంలో ఖాళీ సంచులు, నల్ల పట్టాలు,ట్యాబ్ ల విషయంలో కూడా అవినీతి జరిగిందని,సొసైటీ సొమ్ముతో మీద రైతుల కోసం తెచ్చిన పట్టాలు,ట్యాబులు జాడ పేపర్లకే పరిమితం అని రైతులంటున్నారు.

### పక్కదారి పట్టిన పచ్చిరొట్ట విత్తనాలు




ఆంధ్రకు సరిహద్దు ప్రాంతం కావటంతో ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై వచ్చిన పచ్చిరొట్ట విత్తనాలు కూడా పక్కదారి పడుతున్నాయని అనేకమార్లు ఆధారాలతో పలుపత్రికలో కథనాలు రావడంతో ఆనాటి ప్రజా ప్రతినిది గట్టిగా హెచ్చరించడం జరిగిందని రైతులంటున్నారు.

### సన్నిహితుల అకౌంట్లో నగదు జమ

గ్రామంలోని ప్రాథమిక సహకార సంఘం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం విక్రయించిన రైతులకు కుచ్చుటోపి పెట్టి కాజేసిన నగదును తమ సన్నిహితుల అకౌంట్లో జమ చేయడంతో గమనించిన రైతన్నలు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని సేకరించి సొసైటీ సిబ్బంది ఆగడాలకు అడ్డుకట్ట వేశారు.గ్రామానికి చెందిన ఒక రైతు తన పక్క గ్రామంలోని సొసైటీలో ధాన్యం విక్రయించగా, తనకు తెలియకుండానే తన అకౌంట్లో సుమారు 7 లక్షలకు పైగా నగదు జమయ్యాయి.వెంటనే గ్రామానికి చెందిన సొసైటీ సిబ్బంది వచ్చి అవి మావి అని తీసుకున్నట్లు ఆ రైతు బహిరంగంగానే చెప్పడంతో అసలు విషయం బయటకు పొక్కింది. అంతేకాకుండా గ్రామంలో తమ సన్నిహితులు అకౌంట్లలో సుమారు 20 లక్షల పైగా నగదును కాజేసి పంచుకున్నారని ఆరోపణలు రావడంతో సొసైటీ కి తాళాలు వేసి సిబ్బందిని నిర్బంధించిన ఘటనలు ఉన్నాయని రైతులు అంటున్నారు.దీంతో సిబ్బంది రైతులతో చర్చలు జరిపి కాల్ చేసిన సొమ్ములో కొంత భాగాన్ని ప్రైవేట్ వ్యక్తుల ద్వారా రైతులు అకౌంట్లో వేశారని స్థానిక ఐఓబి బ్యాంకులో ఆ వారం రోజులు పాటు చిట్టా తీస్తే ఎంతమంది రైతులకు ఎంత నగదును జమ చేశారో, ఎంత కాజేశారో ఇట్టే తెలుస్తుందని రైతులు అంటున్నారు.అంతేగాకుండా ఇట్టి విషయాన్నిగట్టిగా ప్రశ్నించిన వారి ధాన్యంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా క్వింటాకు 45 కేజీల చొప్పున కోత విధించి,నష్టపరిచి సునకానందం పొందారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా గత ఆరు నెలల క్రితం వరకు రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వలేదని, రుణమాఫీ విషయంలోనూ,ఏటీఎం కార్డులలోను అవినీతి జరిగిందని రైతులు అంటున్నారు.గతంలోనూ ఈ ఆరోపణలపై అనేక విచారణలు జరిగిన ప్రజా ప్రతినిధుల సహకారంతో నిజాలు నిగ్గు తేలకుండా రైతులకు అన్యాయం చేశారు. సొసైటీ పై ఆరోపణలు ఫుల్ గా ఉన్న చర్యలు మాత్రం శూన్యంగా మారటమే కాకుండా కొంతమందికి కాసులు కురిపిస్తుందని రైతులు వాపోయారు.రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా రైతన్నలకు న్యాయం జరగాలంటే కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంపై సెక్షన్ 51 ఎంక్వయిరీ జరిపించాలని రైతులు మంత్రులను,కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

సూర్య
www.suryaa.com


## శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం





**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలో విప్పలసింగారం గ్రామపంచాయితీలో విద్య, వైద్య, ఇరిగేషన్, ఫారెస్ట్, ఎలక్ట్రికల్, అగ్రికల్చర్, రెవిన్యూశాఖల అధికారులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రజా సమస్యలను సంబంధిత ఆయా శాఖలు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోడేపూడి రాజా జన్మదిన వేడుకలలో పాల్గొన్న మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఖమ్మం పట్టణంలో శుక్రవారం జరిగిన బోడేపూడి రాజా జన్మదిన వేడుకల్లో ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం గౌడ్ బోడెపూడి రాజాను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గౌడ్ మాట్లాడుతూ బోడెపూడి రాజా బోడెపుడి ట్రస్ట్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు బోడెపూడి రాజా తనకు చేతనైన సహాయం చేస్తూ వారి మన్ననలను పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ వెంట ఇల్లందు ఏక్తా హౌస్ కార్యకర్తలు మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాచారి సంతాప సభలో నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు మండల పరిధిలో రామానుజరం గ్రామంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య సోదరుడు బోల్లోజు రామాచారి సంతాప సభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాచారి పోరాట స్ఫూర్తి చాలామంది యువకులు ఆదర్శమన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సూర్యపేట ప్రాంతంలో నుంచి ఇక్కడికి వచ్చి అనేక పోరాటాల చేసి ఎంతోమంది పేదలకు పెద్దదిక్కుగా నిలిచారని తన సోదరుడు స్ఫూర్తితో బొల్లోజు అయోధ్య రాజకీయ జీవితంలో ఒక మంచి నాయకుడిగా ఎదిగి అనేకమైన పదవులలో ఒక మంచి గుర్తింపును సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా అధ్యక్షుడు షాబీర్ పాషా , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, అన్ని పార్టీ సంఘాలు నాయకులు, మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేయాలి



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్రీయ నాయకత్వం ఉద్యమ కారులకు, అమరుల కుటుంబాల కు ప్రకటించి,మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలు పరచాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేసారు. శుక్రవారం జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో వారు మాట్లాడారు .తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇప్పటికే ఎందరో ఉద్యమకారులు అసువులు బాసారని, ఉద్యమ కాలంలో తమకు నాయకులైన తెలంగాణ జన సమితి వ్యవస్థపాక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొకోదండరాం ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండడం ఉద్యమకారులకు సంపూర్ణ నమ్మకం కలిగిందని, కాబట్టి ఉద్యమకారుల ఆవేదనను మెమోరాండం గా ప్రొ: కోదండరాం కి ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం బాధితుల సాధక బాధకాలు విని చేసే ప్రభుత్వం కాబట్టి ఉద్యమకారుల ఆవేదన గురించి సీఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో టి యూ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్, జిల్లా కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఏ రియాజ్, సీనియర్ ఉద్యమకారులు శ్రీపాద సత్యనారాయణ, బొల్లం భాస్కర్, బండి రాజు గౌడ్, అప్పల నాయుడు,మురళి, అంగోత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటనలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెంకలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** జిల్లా పర్యటనలో భాగంగా గవర్నర్ భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ఎంపీలు రఘురామిరెడ్డి, బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం ఎమ్మెల్యే లు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్ , ఎస్పీ రోహిత్ రాజ్, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సమీకృత జిల్లా



అధికారుల కార్యాలయ భవన సముదాయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి క్రీడాకారులను అభినందించి, ఇందిరా మహిళా శక్తి స్టాల్‌లో అమ్ముతున్న పౌషకాహార తిను బండారలను కొనుగోలు చేశారు.

## భద్రాచలంలో పర్యటించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణరాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, భద్రాచలంలో పర్యటించారు.శుక్రవారం భద్రాచలంలో సారపాక ఐటిసి గెస్ట్ హౌస్‌లో బాస చేసిన గవర్నర్ ఉదయం ఎనిమిది గంటలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.. ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని ప్రసాదాలు అందించారు.అనంతరం అక్కడి నుండి బయలుదేరిన గవర్నర్ పట్టణంలో గల ఐఆర్సిఎస్ బ్లడ్ సెంటర్ ను సందర్శించారు. గవర్నర్ నిధుల నుండి రూ.46లక్షలతోనూతనంగా నిర్మించబడిన 20 పడకల తలసేమియా సికిల్సెల్ ఎనిమియా వార్డును గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించినారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తలసేమియా సికిల్సెల్ ఎనిమియా వ్యాధిని అరికట్టుటకు అన్ని చర్యలుచేపడతామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో వైద్య సేవలను అభివృద్ధి పరుచుటకు ఎనిమియా ఆసుపత్రిని కేంద్రంనిధుల నుండి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి పరచుటకు ప్రతిపాదనల పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ భవనాలను 22వ సంవత్సర ము తమిళసాయి సౌందర్య రాజన్ మాజీ గవర్నర్ తెలంగాణరాష్ట్ర గిరిజన అభివృద్ధి కొరకు వార్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయగా నేడు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారంతో పూర్తి చేయడం జరిగిందని ఐఆర్ సి ఎస్ జిల్లా బాధ్యులు డా.ఎస్.ఎల్. కాంతారావు తెలిపారు. అనంతరం ఐ ఆర్ సి కమిటీ ఆధ్వర్యంలో గౌర్నసరి జిష్ణుదేవ్ వర్మను చాలుతో ఘనంగా సన్మానించారు. తలసేమియా సికిల్సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తులకు వైద్య సదుపాయాలు మెరుగు పరుస్తామని,ఆరోగ్యశ్రీ స్కీమ్ నమోదు చేయడానికి అర్హత పొందినదని డాక్టర్ కాంతారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు, బలరాం నాయ క్, ఫారెస్టు డెవెలప్మెంట్ కార్పోరేషన్, ఛైర్మ న్, ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నర్, కలెక్టర్ జితే ష్ పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఆర్టిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ , జాయింట్ సెక్రటరీ టు గవర్నర్,ఎ. శ్రీరాములు, జనరల్ సెక్రటరీ డా.ఎస్.ఎల్.కాంతారావు డా. పి. రాజశేఖర్, పాకాల దుర్గా ప్రసాదు, ఎం.వి.ఐ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## తేగడ ఉపాధ్యాయురాలికి గవర్నర్ మీటింగ్‌కు ఆహ్వానం





**చర్ల సూర్య మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు శుక్రవారం గవర్నర్ విజిట్ లో భాగంగాజిల్లాలో విభిన్న రంగాల్లో ప్రఖ్యాతి గడించిన 25 మంది మహోన్నతులైన కవులు, కళాకారులు, రచయితలు, ప్రకృతి ప్రేమికులు, క్రీడాకారులతో గవర్నర్ మీటింగ్ కు హాజరుకావాలని ఆహ్వానం పంపింది. ఇందులో భాగంగా చర్ల మండలం తేగడ జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాలలో ఇటీవల డీఎస్సీలో హిందీ ఉపాధ్యాయినిగా నియమితురాలైన తురుమెళ్ళ కళ్యాణి కి ఆహ్వానం అందింది. కొత్తగూడెంలోని ఐడిఓసి లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె హాజరై తన కవితతో కూడిన జాతీయ స్థాయి హిందీ సంకలనాన్ని గవర్నర్ కి అందించి ప్రత్యేక ప్రశంసలు పొందారు. కళ్యాణి కవయిత్రి, రచయిత్రి, రేడియో వ్యాఖ్యాత ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి గా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫలితంగా ఈ అరుదైన ఆహ్వానం లభించిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. కళ్యాణి కి పాఠశాల హెచ్ఎం ఎంఈఓ రమణ , తోటి ఉపాధ్యాయులు జ్యోతి, జయమ్మ, తేజ, మంజులవాణిలు , సురేష్ బాబు, యాదగిరి, శ్రీను, శ్రీధర్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# అభివృద్ధి ఫలాలు నిరుపేదలకు అందాలి



ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా అధికారులు, ప్రముఖులతో సమావేశ మందిరంలో ముఖాముఖి సమావేశం అయ్యారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో, ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలకు రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలోని ప్రజలను దారిద్రరేఖ నుండి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు అందర్నీ భాగస్వాములు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు, ఆదివాసి గిరిజన మహిళలు తయారుచేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయని అన్నారు. భవిష్యత్తు అభివృద్ధి మహిళా సాధికారత పై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా సహాయక మహిళలు, గిరిజన మహిళలు తయారు చేసిన చేతి వృత్తుల ప్రదర్శన, వంటకాలలో గుర్తించానని చెప్పారు. అలాగే స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలు, గిరిజన మహిళల గురించి సమాజానికి తెలియజేయాలని, అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు . మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 90.6 శాతం, గిరిజన సంక్షేమ శాఖ గిరిజన విద్యార్థులు పదో తరగతిలో 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు. అలాగే ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని ఆయన చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నదులు, అటవీ సంపద, బిపిఎల్, కెటిపిఎస్, జెన్కో, భారత్ జల నీటి శుద్ధి కర్మాగారం, సింగరేణి గనులు ఉన్నాయని, నిరుద్యోగులైన అన్ని వర్గాల యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే జీవనోపాధి పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాచలం, పర్ణశాలలోని సీతారామచంద్ర స్వామి దేవాలయాల పరంగా పర్యాటక శాఖను అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చని అన్నారు. విద్య, ఆరోగ్యం, కల్చరల్ , వ్యవసాయం ఉపాధి అవకాశాలలో జిల్లాకి జిల్లాకి మధ్య పోటీతత్వం ఉంటే అభివృద్ధి అనేది తప్పనిసరిగా సాధ్యమవుతుందని ముఖ్యంగా గిరిజన గ్రామాలలో నివసిస్తున్న మారుమూల ప్రాంత కొండ రెడ్ల గిరిజనుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొండరెడ్ల కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత గిరిజన రైతులే కాకుండా ఇతర రైతులు కలానుగుణంగా పంటలు పండించుకొని వృద్ధిలోకి రావాలని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్న అధికారులు ముఖ్యంగా గిరిజన గ్రామాలలో కావలసిన మౌలిక సదుపాయాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటే తప్పనిసరిగా గిరిజనులు అభివృద్ధిలోకి వస్తారని అన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో వైద్యశాలలు బాగా పనిచేయాలని, మారుమూల ప్రాంతాలలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను సక్రమంగా నడిచే విధంగా చూడాలని అన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా కావాలని అన్నారు. జిల్లా అభివృద్ధి గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించిన విధానం బాగుందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం, సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు, గిరిజన సంక్షేమం, తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు. రచయిత డాక్టర్ ప్రభు దయాల్, క్లాసికల్ డాన్సర్ సీతా ప్రసాద్, ఔషధ మొక్కల పెంపకం గురించి వెంకటయ్య, సినిమా దర్శకుడు కొండా విజయ్ కుమార్, ఉత్తమ తోట యజమాని, ఎన్ రాజశేఖర్ తో పాటు పలువురు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కవులు, రచయితలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంకటేష్ శ్యామ్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా అధికారులు ఐటిడిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## కబడ్డీ పోటీలకు కలెక్టర్ జీతీష్ వి. పాటిల్‌ను ఆహ్వానించిన పిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) -** రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలకు రావాల్సిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ ఆహ్వానించారు. భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన లను వారి ఛాంబర్ లలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఈ నెల 28 తేదీన ప్రారంభం కానున్న కబడ్డీ పోటీలకు రావాలని సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రావు, రాంబాబు, సందుపట్ల శ్రీనివాస్, కొండ వెంకన్న, జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, పెద్దబాబు, కనకరాజు, సత్యనారాయణ రెడ్డి, సుందర్ లాల్ కోరి, బాల ప్రసాద్ పాసి, హైమావతి, వాణిరెడ్డి, రమాదేవి, సుప్రియ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా 6వ బెటాలియన్ లక్ష్మీదేవిపల్లి మండలంలోని చాతకొండలో బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టడం జరిగింది. రక్తదానం చేసి ప్రాణ దాత లు కావడానికి బెటాలియన్ పోలీసు సిబ్బంది 45 మంది ముందుకు వచ్చి వారి రక్తంను దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అదనపు కమాండెంట్ ఏ అంజయ్య , అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు , బెటాలియన్ యూనిట్ హాస్పటల్ డాక్టర్ బాబూరావు, ఆర్.ఐ శ్యామ్ ప్రసాద్, ఆర్.ఎస్.ఐలు , బెటాలియన్ మెడికల్ సిబ్బంది, బెటాలియన్ పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తుల పరిశీలించిన రాష్ట్ర గవర్నర్

### ఆదివాసీలను ప్రత్యేకంగా అభినందించిన గవర్నర్





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలో చంద్రుగొండ మండలం బెండలపాడు బ్యాంబో క్లస్టర్ ఉత్పత్తులను గవర్నర్ పరిశీలించారు. మారుమూల ఆదివాసి గ్రామంలో బ్యాంబో క్లస్టర్ ఏర్పాటు చేసి ఎంతో మంది గిరిజనులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో అభినందనీయం అన్నారు. బ్యాంబో క్లస్టర్ మరింత అభివృద్ధి చెందాలని అవసరమైతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని సబ్సిడీ రుణాలు అందించి ఎక్కువ మంది గిరిజనులకు ఉపాధి కల్పించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు బ్యాంబో క్లస్టర్ తరఫున ఎదురు ఉత్పత్తులతో తయారు చేసిన బొకేను గవర్నర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల డెవలప్మెంట్ ఆఫీసర్ బయ్యారపు అశోక్, క్లస్టర్ చైర్మన్ వీసం నాగభూషణం వైస్ చైర్మన్ మల్లం కృష్ణయ్య సభ్యులు బొర్రా సురేష్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, పాల్గొన్నారు.

# అంగన్వాడి పోస్ట్ గిరిజనేతరులకు కేటాయింపు

## -జనాభా ప్రాతిపదికన పెనుబల్లి -8 అంగనవాడి ఖాళీ భర్తీ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..

ఐసిడిఎస్ ప్రాజెక్టు కల్లూరు - పెనుబల్లి మండల పరిధిలోని సెక్టార్ పెనుబల్లి-8ఏయిట్ తూర్పు బజారు నందు అంగనవాడి కేంద్రంలోని అంగన్వాడి టీచర్ పోస్ట్ ఖాళీని జనాభా ప్రాతిపదికన గిరిజనేతరులకు కేటాయిస్తున్నట్లు అందుకు గల కారణాలను సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని సిహెచ్ నిర్మల జ్యోతి ఒక ప్రకటన ద్వారా వివరించారు. పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి - 8 తూర్పు బజారులో జనాభా ప్రాతిపదికన ఎస్సీ, 22, ఎస్టీ 1.3, బీసీలు 72.1, జనరల్ 4.06, మైనారటీ 1.5



శాతలుగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జనాభా 40 శాతం పైగా ఉన్నట్లయితే అట్టి అంగనవాడి కేంద్రాన్ని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కేటాయించ బడుతుందని ఇట్టి అంగన్వాడి సెంటర్ పరిధిలోని జనాభా కులాల వారీగా నమోదు అయ్యాయని పేర్కొన్నారు. బజార్ అంగనవాడి కేంద్రం పరిధిలో జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ జనాభా 40 శాతం మించి లేకపోవడంతో ప్రభుత్వ నియమని బంధన ప్రకారం పారదర్శకంగా గిరిజనేతరుల మహిళకు బదిలీ చేయడం జరిగిందని నిర్మల జ్యోతి తెలియజేశారు.

## పిఎంజె ఏబివై, పిఎం ఎస్బివై భీమా సదుపాయం

### - ఎస్బిఐ విఎం బంజర్ మేనేజర్ శివశంకర్




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

ఎస్బిఐ ఖాతదారులకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన (పిఎంజె ఏబివై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్బివై) బీమా సదుపాయాలను ఎస్బిఐ అందిస్తుందని ఎస్బిఐ వి ఎం బంజర్ బ్రాంచ్ మేనేజర్ శివశంకర్ తెలిపారు. పీఎంజె జేబీవై భీమా పాలసీ సంవత్సరానికి రూ.430 చెల్లించి అన్ని రకాల మరణాలకి రెండు లక్షలు జీవిత బీమా పొందవచ్చని, పిఎంజెబివై పాలసీ ద్వారా సంవత్సరానికి రూ. 20 మాత్రమే చెల్లించి ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 2 లక్షలు బీమా సదుపాయాన్ని అందిస్తుందని మేనేజర్ శివ శంకర్ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ఈ అవకాశాన్ని ఖాతా దారులు, పెనుబల్లి మండల ప్రజలు వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

## జీవిత భాగస్వాములకు వైద్య పరీక్ష కేంద్రంను ప్రారంభించిన సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్.



స్థానిక ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల జీవిత భాగస్వాములకు చేయు ఆరోగ్య పరీక్షలకు సంబంధించి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ - 5 ను సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల ఆరోగ్య భద్రతతో పాటు ఆర్టీసీలో ఉద్యోగుల జీవిత భాగస్వామి ఆరోగ్యం కూడా ముఖ్యమనే భావనతో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ గారి ఆదేశానుసారం ఉద్యోగుల జీవిత భాగస్వాములకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షలు ఈనెల 25, 26 తేదీలతో పాటు 28 ,29 తేదీలలో సత్తుపల్లి డిపోలో నిర్వహించబడును అని ఆమె వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం సంస్థలోని ఉద్యోగులు వారి జీవిత భాగస్వాములు ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ సదా అవకాశాన్ని సంస్థ జీవిత భాగస్వాములు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## శక్తి మేధస్సు రక్షణకు అయోడిన్ ఉప్పు దోహదపడుతుంది

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పిల్లలలో శక్తి మేధస్సు రక్షణకు అయోడిన్ ఉప్పు దోహదపడు తుందని నేలకొండపల్లి మండల వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బాలికల వసతి గృహం, సింగారెడ్డిపాలెం లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో వైద్య శిబిరం ను నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రుగ్మతలకు పరీక్షించి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు అయోడైజ్డ ఉప్పు వాడటం వలన పిల్లలలో సరైయన పెరుగుదల. సంగ్రహణ శక్తి,జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. అయోడిన్ కలిగి ఉన్న ఉప్పు ను వాడకపోవటం వలన గాయిటర్ అనే వ్యాధి వస్తుందని అన్నారు. విద్యార్థులు సమతుల ఆహారం తీసుకోవాలని అన్నారు.ప్రతీ రోజు వ్యాయమం చేయటం. ఆటలు ఆడటం,శారీరక శ్రమ చేయటం వల్ల శరీర దారుడ్యం పెరుగుదల, మానసిక ఉల్లాసం జ్ఞాపశక్తి కలిగి ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమాధికారి. మునిసా బేగం,సౌజన్య, గురుకుల కాలేజీ ప్రిన్సిపాల్ ఎం పద్మావతి,ఎస్ ఐ ఓ వీరన్న,వై రాణి,కళావతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులోకి చేపాచ్చే

### - మధిర పెద్ద చెరువులో చేప పిల్లలు విడుదల చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



మధిర, సూర్య మేజర్ న్యూస్:

మత్స్యకారులకు 100% సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా మత్స్య శాఖ అధికారులు, సొసైటీ సంఘం సభ్యుల సమక్షంలో మధిర పట్టణ పెద్ద చెరువు లో శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత చేతుల మీదుగా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీలో భాగంగా మొదట విడతగా పెద్ద చెరువులో 94 వేల పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి శివప్రసాద్, ఫిష్అసిస్టెంట్ గ్రీష్మ, ఇరిగేషన్ ఏఈ అఖిల్, మత్స్యకారులు, సొసైటీ డైరెక్టర్ సభ్యులు,గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## సహాయక సంఘాలు ఆర్థికస్వాలంభన సాధించటమే లక్ష్యం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి ఐకేపీ ఏపీయం ఆశోక్ రాణి అన్నారు.మండలం లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అసీల్ కోడి పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండలం లోని 45 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు కోడి పిల్లల పంపిణీ చేసినట్లు తెలిపారు. 350 గ్రాములు కలిగిన కోడి పిల్ల రూ.105 లకే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ సభ్యురాలికి 50 చొప్పున అందించినట్లు పేర్కొన్నారు. సంఘాల సభ్యులు ఆర్థికంగా నిలబడేందుకు మండల సమాఖ్య ఆధ్వర్యంలో తమిళనాడు నుంచి తీసుకొచ్చి అందిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో మథర్ యూనిట్ 2 వేల పిల్లలతో (ఫౌల్ట్రీ) యూనిట్ ను స్థాపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఎవరైనా -సభ్యులు ఆసక్తి ఉంటే వెంటనే యూనిట్ ఏర్పాట్ల కు చర్యలు తీసుకుంటామని అన్నారు. రూ.30 చొపున 2 వేల పిల్లల ను అందించనున్నట్లు తెలిపారు. యూనిట్ నిర్వాహకులు పిల్లలను పెంచిన తర్వాత ఆరు వారాలకు 350 గ్రాముల తర్వాత 105 చొప్పున స్థానికులకు విక్రయించుకోవచ్చునని అన్నారు. కోడి పిల్లల పెంపకం ద్వారా ఆర్థిక పరిపుష్టి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు శ్రీలత,సుభద్ర, పద్మ,సిసిలు పెద్దపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్ హైవే పనులు నిర్వహిస్తున్న టిప్పర్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

సత్తుపల్లి మేజర్ / వేంసూర్ సూర్య న్యూస్:



గ్రీన్ ఫీల్ హైవే పనులు నిర్వహిస్తున్న లారీ టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేంసూరు మండలం అడసర్లపాడు గ్రామానికి చెందిన తాడికొండ పాండు రంగాచారి (42) మర్లపాడు గ్రామంలో వెల్డింగ్ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం ఉదయం షాప్ నిమిత్తం అడసర్లపాడు గ్రామం నుండి మర్లపాడు వెళ్లేందుకు టూ వీలర్ పై వెళుతుండగా గ్రామంలో గ్రీన్ ఫీల్ హైవే పనులు నిర్వహిస్తున్న టిప్పర్ లారీ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు .మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై స్థానిక ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చొప్పకట్లపాలెంలో ధాన్యం తనిఖీ చెక్ పోస్టు ప్రారంభం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో శుక్రవారం అంతర్రాష్ట్ర సరిహద్దు ధాన్యం తనిఖీ కేంద్ర చెక్ పోస్టును తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ సివిల్ సప్లయ్ డిటి రామచందర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొరుగు రాష్ట్రం నుంచి ధాన్యం జిల్లాలోకి రాకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంపీఓ వివిఎస్ శాస్త్రి, ఎస్ఐ మధుబాబు, ఆర్ఐ గుగులోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గ్రామంలో కుక్కలు,కోతుల బెడద నుంచి, రైతు పంటలను ప్రజలను కాపాలి.. ఎస్కే గౌసుద్దీన్





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్25)గ్రామ పంచాయతీలో కుక్కలు,కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మండల, జిల్లా అధికారులను కోరారు.సింగరేణి గ్రామంలో పంచాయతీ పరిధిలోని పలు కాలనీలు వీటి బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు బెంబేలెత్తిపోతున్నారు.ఒక్కో బజారులో 50 నుంచి 60 కుక్కలు ఉండడంతో అటు నుంచి చిన్నారులు,వృద్ధులు నడిచి వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు.ఈ ఒకపక్క కోతులు ఒకపక్క కుక్కలు బెడద విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రులు కుక్కల అరుపులతో నిద్రలేని పరిస్థితులు ఉన్నాయంటే ఎంతటి విపత్కర పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదన్నారు.ప్రధానంగా రైల్వే స్టేషన్ రోడ్డులో ఎంతో మంది చిన్నారులు కుక్కకాటుకు గురైనట్టు గుర్తు చేశారు.వీటి పరిస్థితి ఇలా ఉంటే కోతుల బెడద మరో తీరుగా ఉందని, ఇండ్లల్లోకి వెళ్లి గందరగోళం సృష్టిస్తు న్నాయన్నారు.దీంతో మహిళలు భయకంపితులు కావడంతో పాటు కోతి కాటుకు ఎంతోమంది గురైతున్నట్టు పేర్కొన్నారు.అలాగే కోతులు వారిపై ఎగబడే ప్రయత్నం చేసిన సమయంలో తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా దెబ్బలు తగిలిన ఘటనలు ఉన్నాయన్నారు. గ్రామాల్లో ఈ రకంగా ఇబ్బందులు ఉంటే, రైతులు రైతు పొలాలలో పంట పొలాలని ఆగం ఆగం చేస్తున్నాయి.ఉదయం లేచిన లాగా ఎత్తు మల్లా చీకటిబడే వరకు రైతులు తమ పంట పొలాలను రక్షించుకోవడానికి కర్రలు కుక్కలు గులేర్లు వీటితో వాటిని తరిమికొట్టడం జరుగుతుంది.రైతుల పంటలకు అపార నష్టం వాటిల్లుతుంది.దీనిపై మండల,జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ,కుక్కల కోతుల బెడద సమస్యను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# డిసెంబర్ 21న మాదిగలు హైదరాబాదుకు తరలి రావాలి

**- సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఎస్సీ వర్గీకరణ అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం.**

**- విద్యా ,ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న మాదిగ యువత.**

**-సీఎం సీటు పదిలం కోసం వర్గీకరణ ను పట్టించుకోని సియం రేవంత్ రెడ్డి.**

**-వచ్చే నెల 4 నుంచి మాదిగల ధర్నాలు,16 నుంచి రథయాత్రలు, -ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం కోసం మాదిగలు మరో ధర్మ యుద్ధానికి సిద్ధం కావాలని అందుకోసం డిసెంబర్ 21 న హైదరాబాదుకు మాదిగలంతా లక్షలాదిగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.స్థానిక టీఎన్జీవోస్ భవన్ లో శుక్రవారం జరిగిన మాదిగల ధర్మ యుద్ధ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . తొలుత స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుంచి డప్పు వాయిద్యాలతో మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికారు. భారీ ప్రదర్శనతో టీఎన్జీవోస్ భవన్ కు వేలాదిగా చేరుకున్నానంతరం మహాసభను ఉద్దేశించి మందకృష్ణ మాదిగ ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఎ, బి ,సి ,డి ల అమలు చేయించుకోవడం కోసం వచ్చేనెల 4 నుంచి మాదిగలు మండల కేంద్రాల్లో భారీ ఎత్తున ధర్మాలు, 16 నుంచి రథయాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ , అసిస్టెంట్ ఇంజనీర్స్ పోస్టుల భర్తీలో , ఎంబీబీఎస్ సీట్లు కేటాయింపులో మాదిగ బిడ్డలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయకపోతే ఇక ముందు జరిగే గ్రూప్ వన్, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీ లోను మాదిగలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగాల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయకపోవడంతో మాదిగ బిడ్డలు విద్యా, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని తెలియజేశారు. సీఎం సీటు కాపాడుకోవడం కోసమే సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా కమిటీల పేరుతో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. తమ వాటా తెచ్చుకునేంతవరకు మాదిగలు తమ పోరాటాన్ని అప్రమత్తంతో కొనసాగించాలని పిలుపునిచ్చారు. సభానంతరం మందకృష్ణ మాదిగను ఉద్యోగులు, జర్నలిస్టులు గజమాలలతో , శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు దేవేంద్ర ప్రసాద్, గుండపాక నరసయ్య, కొత్తపల్లి గురు ప్రసాద్, సుధాకర్, జిమ్మీ శ్రీనివాస్, జమలయ్య,రత్న మహర్షి, ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి, ఎమ్మెస్ ఎఫ్, విహెచ్పిఎస్ , ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభలో ప్రముఖ టీవీ సింగర్ మోదుగు గోవిందరావు, పమ్మి రవి తదితర కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు, డప్పు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**

పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న నలుగురుని అరెస్టు చేశారు. ఈ ఘటన ముదిగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ముదిగొండ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఓ. మురళీ ఉత్తర్వుల ప్రకారంగా కమలాపురం శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు ఏఎస్ఐ సాంబ శివ రావు, సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాడుతున్న కమలాపురం గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులను అరెస్టుచేసి వారి నుంచి రూ.3,130 నగదు,102 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ మురళీ తెలిపారు.

# నీళ్లు అనుకొని యాసిడ్ తాగిన రైతు కూలి

**- తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతూ మృతి.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



ఒక వ్యక్తి మంచి నీళ్లు అనుకుని బ్యాటరీల్లో పోసే యాసిడ్ వాటర్ ని తాగి మృతి చెందిన విషాద ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం కె.డబ్బ్యా చౌడవరం గ్రామానికి చెందిన కణితి సత్యనారాయణ(45) అనే రైతు కూలీ ఈనెల 16వ తేదీన మధ్యాహ్న సమయంలో మద్యం సేవించాడు. మద్యం మత్తులో ట్రాక్టర్ బ్యాటరీలోకి వాడే యాసిడ్ ని మంచినీళ్లుగా భావించి సేవించాడు. యాసిడ్ తాగిన విషయం కుమారుడుకి తెల పడంతో వెంటనే కల్లూరులోని ప్రవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అం దించారు. ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం లోని హాస్పిటల్ కి తరలి ంచి చికిత్స అందించారు. 9 రోజులుగా చికిత్స పొందుతూ గురు వారం రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ విషాద ఘటనతో కె. డబ్బ్యా చౌడవరం గ్రావ ుంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిరా ్యదుతో ఎస్ ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు..

# ఏపీజీవీబీ బ్యాంకులో చోరీయత్నం

**- గ్రిల్స్ తాళాలు పగలక జంట చోరీల విఫల యత్నం**

**- సి సి ఫుటేజ్ ల్లో నమోదైన దృశ్యాలు**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ మేనేజర్**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 25 :**





పట్టణంలో ప్రధాన సెంటర్లో గల ఏపీజీవీబీ బ్యాంకులో శుక్రవారం తెల్లవారు జామున ఇద్దరు జంట చోర్లు బ్యాంకులో చోరీకి విఫల యత్నం చేశారు ఈ ఘటనకు సంబంధించి బ్యాంకు మేనేజర్ రవి కుమార్ తెలిపిన సమాచారం ప్రకారం : వివరాలు ఇలా ఉన్నాయి : పట్టణంలో స్థానికంగా గల ఏపీజీవీబీ బ్యాంకు వద్దకు ఇద్దరు జంటచోర్లు శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల 30 నిమిషాల సమయంలో బ్యాంక్ వద్దకు వచ్చారని బ్యాంకు ఎదురుగా గల గేట్ గ్రిల్స్ కు ఉన్న మూడు తాలల లో ఒకటి గడ్డ పలుకుతో తొలగించారని ఈ ఒక్క దానినే పగలగొట్టడానికి గంట సమయం పట్టిందని అప్పటికే తెల్లవారుజామున 3 గంటల 30 నిమిషాలు సమయం అవుతుందని అదే సమయంలో బ్యాంకు సమీపాన గల సిండికేట్ దుకాణం వద్దకు ఓ సిమెంటు లారీ దిగుమతి కి రాగా దానిని గమనించిన జంట చోర్లు తమ చోరీయత్నంను విరమించుకుని అక్కడ నుంచి వెళ్లిపోయినట్లుగా సిసి ఫుటేజ్ లో నమోదయిందని మేనేజర్ తెలిపారు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు రోజు వారీగా బ్యాంకు అధికారులు విధులకు రాగా బ్యాంకుకు ముందు గల గ్రిల్స్ కు ఉన్న తాళ్లమును పగల కొట్టినట్లుగా ఉందని వారు తెలిపారు ఇట్టి విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని బ్యాంకు మేనేజర్ రవికుమార్ వెల్లడించారు కాగా ఘటన స్థలానికి సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తు లింగయ్య ఎస్సై షాకీర్ చేరుకుని బ్యాంకు అధికారుల నుండి వివరాలను సేకరించడమే కాకుండా సిసి ఫుటేజ్ రికార్డులను పరిశీలించినట్లు వారు తెలిపారు కాగా పోలీసులు కేసు దర్యాప్తు చేయాల్సి ఉంది.

# అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి.....రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

-పర్యావరణాన్ని సంరక్షించడం మనందరి బాధ్యత

-ఖమ్మం బౌద్ధ స్థూపం అభివృద్ధితో పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది

-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషన్ టూర్ నిర్వహణను మెచ్చుకున్న గవర్నర్

-కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ప్రముఖులు, -కళాకారులు, రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించిన గవర్నర్








**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఖమ్మం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా అధికారులు, ప్రముఖులు, కళాకారులు రచయితలు, క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. ఖమ్మం జిల్లా ప్రాముఖ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య లాగే తాను పర్యావరణ వేత్తగా తన కెరియర్ ను ప్రారంభించానని, ప్రకృతి దైవంతో సమానమనే భావన మన అందరిలో ఉండాలని, ధర్మో రక్షితః రక్షితః నినాదం ప్రకారం పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని అన్నారు. ఖమ్మం జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయడం చాలా బాగుందని, కొత్తగూడెం జిల్లాలో పాఠశాలల్లో మెడిసినల్ మొక్కలు పెంచుతున్నారని, ఖమ్మం జిల్లాలోను ఇది అమలు చేయాలని గవర్నర్ సూచించారు. జిల్లాలోని ప్రతి ఇంటిలో మొక్కలు పెంచాలని, చెట్లు మన జీవనానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో అవకాశం ఉందని, సార్ నాథ్ లాగా బౌద్ధ స్థూపం అభివృద్ధి కావాలని, అనేక మంది పర్యాటకులు జిల్లాకు రావాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఎడ్యుకేషనల్ టూర్ చాలా బాగున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలతో పిల్లలు పాఠ్య పుస్తకాల కంటే మెరుగ్గా నేర్చుకుంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల ఎడ్యుకేషన్ టూర్ నిర్వహించాలని గవర్నర్ సూచించారు. డబ్బుతో మాత్రమే అభివృద్ధి సాధ్యం కాదని, సమయం, మంచి విజన్, చిత్తశుద్ధి అవసరమని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక పురావస్తు శాఖ ప్రదేశాలు, దేవాలయాలు, స్టెప్ వెల్స్ ఉన్నాయని అన్నారు. ప్రకృతి నుండి వచ్చే భారీ వర్షాలు, విపత్తులను మనం ఎవరం ఆపలేమని, విపత్తుల సమయంలో ప్రాణ నష్టం తక్కువగా జరిగే విధంగా, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు చేపట్టిన పునరావాస చర్యలు, ప్రజలకు పరిహారం సకాలంలో అందజేసి ఆదుకున్న విధానం అభినందనీయమని గవర్నర్ కొనియాడారు. వరదలు వంటి విపత్తు సమయాలలో ప్రజలు ఆధార్ కార్డు, పాన్ కార్డు, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు కోల్పోతారని, వాటిని ప్రజలకు త్వరగా అందించేందుకు ప్రత్యేకంగా క్యాంప్ లు నిర్వహించడం పట్ల కలెక్టర్ ను గవర్నర్ అభినందించారు. ఖమ్మం జిల్లాను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చే లక్ష్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, రచయితలు, కళాకారులు భాగస్వాములు కావాలని అన్నారు. విద్య, వైద్య రంగాలలో జిల్లా మెరుగైన స్థానంలో ఉందని అన్నారు. జిల్లాలో మరోసారి పర్యటించినప్పుడు ప్రముఖులతో పర్యాటక ప్రాంతాలను పరిశీలిస్తానని గవర్నర్ తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసినందుకు రాష్ట్ర గవర్నర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో యువకులైన కలెక్టర్లు ఉండటం అదృష్టమని, వారి నాయకత్వంలో జిల్లాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో పాలేరు రిజర్వాయర్, బుద్ధ స్తూపం, కిన్నెరసాని, కేటిపిఎస్ మొదలైన అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, రాబోయే కాలంలో గవర్నర్ కు అందుబాటులో ఉన్న సమయంలో మరోసారి జిల్లాలో పర్యటించి వీటిని సందర్శించాలని ఎంపీ కోరారు. కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో డెంగ్యూ, అనీమియా కేసులు అధికంగా నమోదయే వ్యవని, గత కొన్ని సంవత్సరాలుగా తీసుకున్న చర్యల వల్ల నేడు గణనీయంగా తగ్గించామని, అనీమియా కేసులను గత మూడు సంవత్సరాలుగా ఆరు వంతుల వరకు తగ్గాయని తెలిపారు. డెంగ్యూ కేసుల నివారణకు జిల్లాలో తీసుకుం టున్న చర్యలను కలెక్టర్ వివరించారు. జిల్లా ఖమ్మం ఆసుపత్రిలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసేందుకు డయాగ్నొస్టిక్ హబ్ ఏర్పాటు చేశామని, పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా శాంపిల్స్ కలెక్షన్ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో బ్రెస్ట్ క్యాన్సర్, సర్జికల్ క్యాన్సర్ ముందుగానే గుర్తించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. జిల్లాలో 1512 ప్రభుత్వ పాఠశాలల్లో 1,53,967 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 31 కోట్లతో పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని అన్నారు. మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలన, విద్యార్థులకు అవసరమైన గైడెన్స్ అందించేందుకు జిల్లా అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రత్యేక డ్రైవ్ ఖమ్మం జిల్లాలో అమలు చేశామని అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే విధంగా క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య స్ఫూర్తితో మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు రుణాలు అందిస్తూ, వారు లాభసాటిగా వ్యాపారాలు నడిపించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అన్నారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో 20 వేల మంది మహిళా సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని అన్నారు. మహిళలతో పాల వ్యాపారం చేయించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో మిర్చి సాగు విస్తరణకు, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో మిర్చి చిల్లింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు ఖమ్మం జిల్లాలో ఉందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆయిల్ పామ్ పంట సాగు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం చిన్నారి వినూత్న కార్యక్రమం చేపట్టామని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల వల్ల ఖమ్మం జిల్లా ఇబ్బంది పడిందని, 50 వేల ప్రజలు ప్రభావితం అయ్యారని, 38 వేల పైగా ఎకరాల్లో పంట దెబ్బతిందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది చేసిన కృషి కారణంగా వారం రోజుల్లో వరద ప్రభావిత ప్రాంతాలలో పునరుద్దరణ చేశామని, రికార్డు సమయంలో బాధితులకు నష్ట పరిహారం అందించామని అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మాట్లాడుతూ, చెట్లను మనం కాపాడితే చెట్లు మనల్ని కాపాడతాయని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వానికి ఆదాయం లభించే విధంగా ఎర్రచందనం, శ్రీ గంధం మొక్కలు పెంచుతున్నామని అన్నారు. చెట్లు పెంపకానికి ఉపయోగపడే విధంగా హరిత వేతనం పెంచాలని, ఇల్లు ఇప్పించాలని, తాను నాటిన మొక్కలు ఎండిపోకుండా గ్రామాల సిబ్బందితో నీళ్లు పోయించాలని ఆయన జిల్లా యంత్రాంగాన్ని అధికారులను విజ్ఞప్తి చేశారు. నంది అవార్డు గ్రహీత కవి దేవేంద్ర మాట్లాడుతూ, బాల కార్మికులపై రాసిన గీతానికి నంది అవార్డు 2003 సంవత్సరంలో లభించిందని తెలిపారు. సీనియర్ స్టేజ్ ఆర్టిస్ట్ పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కళాకారుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని, ఖమ్మం జిల్లాలోని పేద కళాకారుల జాబితా రాష్ట్రానికి పంపామని, వారికి దయచేసి కళాకారుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో ఉన్న నాటక రంగ సంస్థలకు ఆర్థిక సహాయం అందజేయాలని , రాష్ట్ర స్థాయిలో పౌరాణిక నాటక పోటీలను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చంద్రమోహన్ మాట్లాడుతూ, 1870 వరద ప్రభావిత కుటుంబాలకు గవర్నర్ అందించిన నిధులతో సహాయం అందించామని అన్నారు. 5600 సీనియర్ సిటిజన్ లకు సంవత్సరంలో 111 గ్రామాల్లో పేషెంట్లకు వైద్య సహాయం అందించామని అన్నారు. కాళోజీ అవార్డు గ్రహీత కవి డాక్టర్ సీతారాం మాట్లాడుతూ, న్యాక్ చే దేశంలోనే ఏం రేటింగ్ పొందిన కళాశాలలో తాను అధ్యాపకునిగా పని చేస్తున్నానని అన్నారు. ఎమునూరు రాళ్ళపై గవర్నర్ కు కవిత వినిపించారు. అనంతరం అంతర్జాతీయ క్రీడాకారిణీ పవిత్రా చారీ, అంతర్జాతీయ సెయిలర్ పి. అఖిల్, స్టేజీ ఆర్టిస్ట్ తాటి కొండల నరసింహా రావు, కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు కవి ప్రసెన్ సాహిత్య, సీనియర్ ఆర్టిస్ట్ ఎన్. రవి, కవి మువ్వా శ్రీనివాస రావు, వ్యాఖ్యాత, తెలుగు టెక్స్ట్ బుక్ రచయిత కన్నెగంటి వెంకటయ్య, కవి, ఫైవెర్ అప్ ఫ్రంట్ అవార్డు గ్రహీత ఇబ్రహీం నిర్గున్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పీసర ప్రభాకరరెడ్డి, సీనియర్ డ్యాన్స్ మాస్టర్ ఆచార్య ఎస్. మాధవరావు లతో గవర్నర్ కు తాము సంబంధిత రంగాల్లో అందిస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సోమశేఖర శర్మ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## జామే మసీద్ నూతన సదర్‌గా షేక్ నాయబ్ రసూల్ ఎన్నిక

**సత్తుపల్లి మేజెస్ సూర్య న్యూస్ :**

సత్తుపల్లి జామే మసీద్ సదర్ ఎన్నికల్లో సదరుగా షేక్ నాయబ్ రసూల్ ను స్థానిక ముస్లింలు శుక్రవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. గత మూడు నెలలుగా వాయిదాలు పడుతూ వస్తున్న మజీద్ కమిటీ ఎన్నికల మసూర కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ ఎన్నికల ప్రక్రియ సజావుగా ఏర్పాటు చేసి ముస్లిం సోదరులు అందరూ కలిసి నాయబ్ రసూల్ ని సదరుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సదర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంతటి గొప్పటి బాధ్యతను



ఇచ్చినందుకు ప్రతి ఒక్క ముస్లిం సోదరులకు నా యొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నిరంతరం మసీదు , ముస్లిమ్ సోదరుల ఉన్నత అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని తెలిపినారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన ఐదు రోజుల కమ్యూనికేషన్ & సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉద్యోగ సాధనలో విద్యతోపాటు కమ్యూనికేషన్ & సాఫ్ట్ స్కిల్స్ ప్రాముఖ్యమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్ & సాఫ్ట్ స్కిల్స్ పై కూడా పట్టు సాధించాలని తద్వారా అత్యధిక ప్లేస్మెంట్స్ పొందగలరని వారు తెలిపారు.గత ఐదు రోజులుగా విద్యార్థులకు “ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్” పై అవగాహన కల్పిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. గ్రూప్ డిస్కషన్స్, రీడింగ్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్, సెల్ఫ్ ఇంట్రోడక్షన్ మరియు ఇంటర్వ్యూస్కిల్స్ పై అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. బహుళజాతి కంపెనీలలో, క్లైంట్స్తో సంభాషించుటలో భావవ్యక్తీకరణ కీలకమని వారు తెలిపారు.వివిధ బహుళజాతి కంపెనీ ఉద్యోగులకు శిక్షణను ఇచ్చిన అనుభవం కలిగిన ట్రైనర్ ఆతోషిరాయ్ ద్వారా తమ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పై శిక్షణ కల్పించామని, తద్వారా తమ విద్యార్థులలోని ఇన్ఫిరియారిటీ ని తగ్గించగలిగామని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. గ్రూప్ గా ఉన్నప్పుడు అందరిలో తమ భావాన్ని వ్యక్తీకరించడం, స్టేజ్ ఫియర్ని ఎదుర్కోవడం వంటి కీలక అంశాలపై విద్యార్థులచే ప్రెజెంటేషన్ ఇప్పంచామని వారు తెలిపారు. అనంతరం ట్రైనర్ ఆతోషిరాయ్ను వారు సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. యన్. శ్రీనివాసరావు, డా. కె. అమిత్ బంధాజ్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.





# శిధిలావస్థలో బేతాళ్లపాడు పాఠశాల

**-విద్యార్థులకు చెట్ల కిందనే విద్యా బోధన, -స్థలానికి 5 భవనానికి రూ 10 లక్షలు కేటాయిస్తానన్న కలెక్టర్**

**-పాఠశాల భవనం నిర్మణానికి నివేదిక ఇవ్వని అధికారులు**

**-నివేదికకు జాప్యం ఎందుకని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లితండ్రులు**







**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
మండల పరిధిలోని బేతాళపాడు పంచాయతీ రేగళ్ల తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. శిదిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మిస్తామని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల పర్యటన లో భాగంగా స్వయంగా పరిశీలించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత పాఠశాల రేగళ్ల తండా కు దూరంగా ఉండడంతో గ్రామానికి దగ్గరగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. తండాకు దగ్గరలో కలెక్టర్ చెప్పినట్లు గానే 5 గుంటల స్థలానికి రూ 5 లక్షలు, పాఠశాల నూతన భవనం నిర్మాణానికి 10 మంజూరు చేసారు. మండల అధికారులను పాఠశాల నిర్మాణం కొరకు నివేదిక సిద్ధం చేసి తమకు పంపించాలని ఆదేశించారు.మండల అధికారులు నేటి వరకు నివేదికలు పంపించలేదని, ఇప్పటి వరకు ఎటువంటి పనులు మొదలు పెట్ట లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. శిధిలావస్థకు చేరుకుని పెచ్చులు ఊడి పడుతున్న భవనంలో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన నిర్వహించడం లేదు. పాఠశాల ఆవరణంలో చెట్ల కింద కూర్చోబెట్టి చదువు చెప్పడం జరుగుతుంది. ఒక్కోసారి ఎండలో, వర్షంలో విద్యార్థులు పాఠాలు నేర్చుకోవడం జరుగుతుంది. స్కూల్ బిల్లింగ్ ఒక పక్కకు ఒరిగిన విధంగా ఉండటం చూసి లోపలికి వెళ్లాలంటే భయపడుతున్న పిల్లలను పాఠశాలకు పంపే పరిస్థితిలో లేమని తల్లితండ్రులు వాపోతున్నారు. పాఠశాలలో విష సర్పాలు కనిపిస్తున్నాయని పిల్లలు ఇళ్ళ వద్ద చెబుతున్నారని,చెట్టు కింద తమ పిల్లలు చదువుకునే పరిస్థితిని గుర్తెరిగిన అధికారులు పాఠశాల నూతన భవన నిర్మాణం కొరకు నివేదికలు పంపేందుకు జాప్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ పాఠశాల భవన నిర్మాణ విషయంపై మండల అధికారుల నుంచి నివేదికలు తెప్పించుకుని త్వరితగతిన పాఠశాల నిర్మాణం పూర్తి చేయవలసిందిగా కోరుతున్నారు.

# కామేపల్లి ప్రాథమిక వైద్యశాల లోను ట్రైనీ ఐఏఎస్ అధికారుల సందర్శన



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండలంలో ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం పర్యటించింది. మండలంలోని పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్యం, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి శుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఖమ్మం ఎంపీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఖమ్మం ఐడిఓసిలో మర్యాద పూర్వకంగా కలిసిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి .... ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర గవర్నర్తో ముఖాముఖిలో ప్రభాకరాచార్యులు

**-పుస్తక రచనలు గవర్నర్కు బహుకరణ**



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ప్రముఖ వ్యక్తులతో గవర్నర్చే ముఖా ముఖి కార్యక్ర మంలో అశ్వరావుపేటకు చెందిన ప్రముఖ సాహితీ వేత్త అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులుకు అవకాశం దక్కింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు చెందిన ప్రముఖ వ్యక్తులను ఎంపిక చేసిన కవులను రచయితలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గవర్నర్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకరాచార్యులు తాను రచించిన పుస్తకాలను గవర్నర్ కు బహూకరించారు. గవర్నర్ ప్రభాకరా చార్యులను అభినందించారు. సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ వివిధ రంగాలలో నైపుణ్యం సాధించిన వ్యక్తులతో దేశ అభివృద్ధి జరుగుతుందని నైపుణ్యాలు పెరిగితే దేశం ముందడుగు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎస్పి రోహిత్ రాజ్ ఐపిఎస్ తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట వ్యక్తికి అవకాశం రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగుల వన సమారాధన వన భోజనం కార్యక్రమం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**
నవంబర్ 3 న సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరగతలపెట్టిన వనసమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచారంలో భాగంగా ఈ రోజు టీఎన్జీవో నెలకొండపల్లి యూనిట్ కమిటి అద్వర్యంలో కూసుమంచి,నెలకొండపల్లి, ముదిగొండ మండలలో గల ఖ జానా కార్యాలయం, ఎంపీడీవో ఆఫీస్ ,ఎంఆర్ఓ ఆఫీస్, PHC ఆఫీవ్ లో గోడ పత్రిక ఆవిష్కరించి ఉద్యోగులకి అందరికి కరపత్రాలని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనిట్ నాయకులు బి అవినాష్, ఎ రవి కుమార్, విజయ్, చలపతి, అను రాధ, మమత కుమారి, శివ, అది నారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్యోగుల అందరూ కలసి విజయవంతం చేసి ఐక్యత చాటాలని కోరారు.

# ట్రైనీ ఐఏఎస్‌ల పర్యటన విజయవంతం

**- కేంద్ర, రాష్ట్ర పథకాల అమలు తీరు పరిశీలన**
**-గ్రామీణ ప్రజల జీవన విధానం, సమస్యలపై అధ్యయనం**
**-ఫొటోలు, వీడియోలతో డాక్యుమెంట్**
**-అనేక విషయాలు తెలుసుకున్నామన్నా శిక్షణ సివిల్ సర్వేంట్లు**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండలంలో ట్రైనీ ఐఏఎస్‌ల బృందాల పర్యటన విజయవంతమైంది. ఐదు రోజుల పాటు జరిగిన ఈ పర్యటన శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది . సభ్యులు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆరాతీశారు. గ్రామీణ ప్రజలతొ మమేకమై వారి జీవన విధానం, సంస్కృతీ సాంప్రదాయాలపై అధ్యయనం చేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. శిక్షణ సివిల్ సర్వేంట్లు ఎదుర్కొన్న అనుభవాలు, విశేషాలతో డాక్యుమెంటరీని రూపొందించారు. గ్రామీణ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి వారి సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, గ్రామీణ జీవన విధానం, జీవనోపాధి, గిరిజనులు, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతు రుణమాఫీ, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, బియ్యంపై రాయితీ, గొర్రెల పంపిణీ, పోడు భూముల పట్టాలు, రైతుబీమా, విద్యుత్ రాయితీతో పాటు పలు అంశాలు, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును అడిగి తెలుసు కున్నారు. అలాగే గ్రామాల్లో పర్యటిస్తూ అంగనవాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లు, పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.గ్రామాల్లో పల్లె ప్రగతిలో చేపట్టిన వైకుంఠధామం, సీసీ రోడ్లు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, హరితహారంలోని మొక్కలు, పల్లె పార్కులు, గ్రీన్ యార్డును పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ఆదివాసులు పండించే పంటలను పరిశీలించి వారు చేసే వ్యవసాయ విధానాన్ని ఫొటోలు, వీడియోలు తీసుకొని డాక్యుమెంట్ చేసి భద్రపరుచుకున్నారు. క్షేత్రస్థాం యిలో పర్యటించి అధ్యయనం చేయడంతో తమకు భవిష్యత్‌లో చాలా ఉపయోగపడుతుందని వివిధ రాష్ట్రాల శిక్షణ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం సభ్యులు చెబుతున్నారు. ఆదివాసీ జీవన విధానం ప్రభుత్వ పథకాల అమలు అంశాలపై వారి అభిప్రాయాలను 'నమస్తే తెలంగాణ'తో పంచుకున్నారు. చివరి రోజు అయిన శుక్రవారం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. శుక్రవారం నాడు తిరుమలాయపాలెం మండలం నందు శిక్షణ నిమిత్తం వచ్చిన ఐ.ఏ.యస్. / ఐ.పి.యస్. బ్రుందం (6) కు శిక్షణ ఆఖరి రోజు కావడంతో ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ నందు వారికి వీడ్కోలు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతువేదిక, ప్రభుత్వ ఆసుపత్రి, కె.జి.బి.వి. మహిళల విద్యాలయం, తహశీల్దార్ కార్యాల యం, పోలీసు స్టేషన్ మరియు యం.పి.డి.ఓ. కార్యాలయం లను సందర్శించారు. కె.జి.బి.వి. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.రామక్రిష్ణ, యం.పి.ఓ. పి.సూర్యనారా యణ, వ్యవసాయ అధికారి సీతారాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ కె.నరసింహారావు, గిర్దావర్ ఆర్.వీరయ్య, లహరి, ఇ.జి.యస్. ఏపిఓ కె.నరసింహారావు, ఐసీడీఎస్ ఏ.సి.డి.పి.ఓ. ఉషారాణి, యం.పి.డి.ఓ. కార్యాలయం పర్యవేక్షకులు శ్రీమతి యం.యస్.యస్. శారద ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గోవర్ధన్ రెడ్డికి నివాళులర్పించిన జే.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక జే.వి.యర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ ఆఫీస్ కార్యాలయంలో డిప్యూటీ సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న గోవర్ధన్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుది శ్వాస విడవడంతో విషయం తెలుసుకున్న ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ హుటాహుటిన గోవర్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి సింగరేణి సంస్థ లో సుమారు 35 సంవత్సరాలు విధులు నిర్వహించారని సౌమ్యుడుగా , పని రాక్షసుడిగా ఉండేవాడని విధి నిర్వహణలో తనకు ఏ పని అప్పగించిన అతి తక్కువ సమయంలో పని పూర్తి చేసి అధికారుల మన్ననలు పొందే వారిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సింగరేణి అధికారులు , యూనియన్ నాయకులు , క్లారికల్ స్టాఫ్ , సూపర్వైజర్లు , ఉద్యోగులు డి.ఎల్.ఆర్ కార్మిక సోదరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఏపీజీవీబీ బ్యాంకు సేవలు అందరూ వినియోగించుకోవాలి

**-బ్యాంక్ మిత్ర యంద్ర ఉమా రాణీ కి అభినందనలు**




**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఏపీజీవీబీ పండితాపురం శాఖ ఆవరణలో బ్యాంక్ మిత్రాల మీటింగ్ జరిగింది. ఉత్తమ ప్రదర్శన కనపర్చిన యంద్ర ఉమా రాణీ w/o రామ నాగయ్య నీ బ్రాంచ్ మేనేజర్ పి. శ్రీని వాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బ్యాంక్ మిత్రాలు గ్రామంలో బ్యాంకింగ్ సంబంధిత అన్ని సేవలు చేయాలని, డిజిటల్ సేవింగ్స్ అకౌంట్స్, ఏటీఎం కార్డ్స్, మొబైల్ బ్యాంకింగ్ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు దీనితో పాటు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ జీవిత భీమా, ప్రమాద భీమా ఇన్సూరెన్స్ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జయ ప్రకాష్, క్యాషియర్ ఉపేంద్రమ్మ, అటెండర్ రామ నాగయ్య పాల్గొన్నారు

# పంట నష్టపరిహారం అర్హులైన రైతులకే ఇవ్వాలి

**-అనర్హుల నుండి పరిహారం రికవరీ చేయాలి**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
ఇటీవల కురిసిన వర్షాలకు రైతులకు పంట నష్టం జరగగా, వ్యవసాయ అధికారులు నిర్వహించిన సర్వేలో అనర్హులకు పరిహారం అందిందని, నిజమైన రైతులు నష్టపోయారని సిపిఐ జిల్లా నాయకులు పారుపల్లి నరసింహారావు అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు నిర్వహించిన సర్వే ప్రకారం పంట నష్ట పరిహారం పొందిన రైతుల జాబితాను వెల్లడించాలని డిమాండ్ చేశారు. పంట నష్టం జరగకుండానే కొందరికి, పంట సాగు చేయకపోయినా మరికొందరికి పరిహారం అందిందని, తప్పుడు సర్వేకు పాల్పడిన వ్యవసాయ అధికారు లపై చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల వద్ద నుండి పరిహారాన్ని రికవరీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా నాయకులు తూము రోషన్ కుమార్, కృష్ణయ్య, కోటయ్య శ్రీకాంత్, వెంకన్న, నరసింహారావు పాల్గొన్నారు.

# సోషల్ అసిస్టెంట్ నాగరాజుకు సన్మానం.



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:-**
జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఎర్రుపాలెం లో సోషల్ అసిస్టెంట్ గా ఇటీవల డీఎస్సీ లో ఎంపికై ఎర్రుపాలెం పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న గొర్రాజు నాగరాజును మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు శుక్రవారం శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు 12 సంవత్సరాల పాటు మండల విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్పిగా సేవలుఅందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, జ్యోతి,ఉపాధ్యాయ సంఘం నాయకులు,అనుమోలు కోటేశ్వరరావు,నండ్రు వెంకటేశ్వర్లు,కంచర్ల శ్రీనివాసరావు,మదన్ మోహన్ రెడ్డి,ఎస్.సంగిరెడ్డి సైదారావు,బజారు తదితరులు పాల్గొన్నారు.

# బాజుల్లాయిగూడెంలో మద్దెల నర్సయ్య ఘనంగా వర్థంతి...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 25)మండలంలో బాజుమల్లాయిగూడెంలో శుక్రవారం సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు అమరజీవి మద్దెల నర్సయ్య 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.నర్సయ్య స్తూపం వద్ద పూలమాలలు వేసి నాయకులు నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వల్లేబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య మాట్లాడుతూ అనేక నిర్బంధాలను, కేసులను ఎదుర్కొన్ని పోరాటాలు నెరిపినమద్దెల నర్సయ్య ఆదర్శ జీవి అని కొనియాడారు.పోడు పోరాటంలో కీలక పాత్రపోషించి పోడుపై హక్కుల దక్కటానికి కారకులైనారన్నారు.కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజలను మభ్యపుచ్చుతున్నాయన్నారు.ప్రజలను వంచిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటలకు అమరుల స్ఫూర్తితో సన్నద్ధం అవుదామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి,గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, నాయకులు రాచబంటి పుల్లయ్య,శేరు వెంకటేశ్వర్లు,భూక్య శ్రీను, మమద్దెల నరసయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దరిపల్లి కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (డేర్ కళాశాల) నందు శుక్ర వారం ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల జె.బి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (యుజి సి అటానమస్ కళాశాల), హైదరాబాద్ వారితో ఏఐసిటిఈ మార్గదర్శన్ లో భాగంగా డేర్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెబిఐటి కళాశాల అకాడమిక్ డీన్ మరియు ఏఐసిటిఈ మార్గదర్శన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.డి సలావుద్దీన్ వారు మాట్లాడుతూ ఏఐసిటిఈ వారి మార్గదర్శన్ ప్రోగ్రాం లో భాగంగా డేర్ కళాశాలకి అవసరమైన నాక్, ఎన్ బీఏ అసెస్మెంట్ ఎన్ ఐ ఆర్ ఎఫ్, టైమ్స్ నౌ ర్యాంకింగ్ కొరకు కావలసిన టెక్నికల్ పర్యవేక్షణ కోసం జెబిఐటి కళాశాల వారితో అవగాహన ఒప్పందం కుదిరిందని తెలిపారు. అంతే కాకుండా ఫ్యాకల్టీకి మంచి ఫ్యాకల్టీగా ఎదగడానికి కావలసిన క్రియేటివిటీ, కమ్యూనికేషన్స్ స్కిల్స్, లర్నింగ్ అవుట్ కం, కెరీర్ డెవలప్మెంట్, పేపర్ పబ్లికేషన్స్ ను అలవర్చుకోవాలని, కళాశాలకి అవసరమైన మంచి ప్లేస్మెంట్ సదుపాయాలు, హయ్యర్ స్టడీస్ ఆపర్చునిటీస్, ఎంటర్ప్రెన్యూర్షిప్ ను విద్యార్థిని విద్యార్థులకు అందించాలని సూచించారు. అంతే కాకుండా స్లో లెర్నర్ అడ్వాన్స్ లర్నర్ గురించి ఏ విధంగా ఫ్యాకల్టీ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ యుబిఏ కోఆర్డినేటర్ రమ్యశ్రీ, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, ఎంబీఏ ఫ్యాకల్టీ రవి, ప్రవీణ్, పుల్లయ్య, సంజన, నవీన్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# తాతా రంగారావు మృతి పట్ల మాజీ ఎంపి నామ సంతాపం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు తాతా రంగారావు మృతి పట్ల ఖమ్మం బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. రంగారావు కుటుంబ సభ్యులతో నామ చరవాణి ద్వారా మాట్లాడి, రంగారావు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని చెప్పారు. రంగారావు మూడు దశాబ్దాలుగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో సేవలందించి, తాటిపూడి సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా, వైరా విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా అనేక సేవలందించారన్నారు. ఆయన కృషి, ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన విధానం నామ ప్రశంసించారు. తాతా రంగారావు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా తాతా రంగారావు తో వున్నా అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తాతా రంగారావు ఆత్మకు శాంతి చేకూరాలని నామ ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కుక్కలు కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడండి సారూ ????

**-సత్తుపల్లి నియోజకవర్గ కల్లూరు మండలం యువజన కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు షేక్ అఫ్రోజ్**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 25 :**
కుక్కలు కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు షేక్ అఫ్రోజ్ అధికారులను కోరారు కల్లూరు పంచాయతీ పరిధిలోని పలు వెంచర్ల లోని కాలనీలు ఎన్ ఎస్ పి క్రాస్ రోడ్డు అంబేద్కర్ నగర్ శాంతినగర్ రాధాకృష్ణ మూర్తి హాస్పిటల్ రోడ్ సోమలింగారెడ్డి హాస్పిటల్ రోడ్డు గర్ల్స్ హై స్కూల్ లో వీటి బెడదతో ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ఒక్కో బజారులో 20 నుంచి 30 కుక్కలు ఉండడంతో అటు నుంచి చిన్నారులు వృద్ధులు వాహన దారులు నడిచి వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు ఈ బెడద విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు రాత్రులు కుక్కల అరుపులతో నిద్రలేని పరిస్థితులు ఉన్నాయంటే ఎంతటి విపత్కర పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదన్నారు ప్రధానంగా యు పి ఎస్ రోడ్డు లో ఎంతో మంది చిన్నారులు కుక్కకాటుకు గురైనట్టు గుర్తు చేశారు .వీటి పరిస్థితి ఇలా ఉంటే మారో వైపు కోతుల బెడద మరో తీరుగా ఉందని ఇండ్ల ల్లోకి వెళ్లి గందరగోళం సృష్టిస్తున్నాయన్నారు దీంతో మహిళలు భయకంపితులు కావడంతో పాటు కోతి కాటుకు గురౌతున్నట్టు వారు పేర్కొన్నారు అలాగే కోతులు వారిపై ఎగబడే ప్రయత్నం చేసిన సమయంలో తప్పించుకునే ప్రయత్నంలో భాగంగా దెబ్బలు తగిలిన ఘటనలు కూడా కో కొల్లలు దీనిపై అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని మాజీ వార్డు సభ్యులు షేక్ అఫ్రోజ్ మీడియాతో అన్నారు.

# 75 సంవత్సరాలుగా ప్రజాసేవలో "జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్"

## - కేంద్రంలో వక్ఫ్ భూముల బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం అభినందనీయం
## - సమసమాజ నిర్మాణంలో భాగంగా జర్నలిస్టులు మత సామరస్యాన్ని కాపాడాలి
## - జమాతె ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
దేశంలో జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ (జెఐహెచ్) గత 75 సంవత్సరాలుగా ప్రజాసేవలో నిమగ్నమై ఉందని,పేదలు, నిరుపేదలు, అనాదలు, అనాథ పిల్లలు, విదవరాళ్ళకు ఆర్థికసాయం అందించడంతో పాటు విద్యా సహాయం చేయడం తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం చేపడుతూ ప్రజాసేవలో జమాఅతె ఇస్లామి హింద్ నిమగ్నమై ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబశ్శిర్ ఉజ్ జఫర్ అన్నారు. శుక్రవారం స్థానిక సంఘ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఖలీద్ మాట్లాడుతూ... జమాఅతె ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో 75 సంవత్సరాలుగా నిరుపేదలకు ఉచిత వైద్యంతో జెఐహెచ్ క్లినిక్ లు, మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులను నడుపుతోందని అన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులకు సాంకేతిక విద్యా సహాయం, ఉచిత కంప్యూటర్ శిక్షణను అందిస్తున్నామన్నారు. సమాజంలో సత్యం, ధర్మం, శాంతి, సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, సామాజిక దుష్ప్రవర్తనలను నిర్మూలి ంచడానికి కట్టుబడి జెఐహెచ్ పనిచేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మెరుగైన పరిపాలనను ఆశించి ఎన్నుకున్నారన్నారు. ఈ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు వారి స్థితిగ తుల పట్ల వారి అభివృద్ధిలో సమన్యాయం అందిస్తుందని ఆశిస్తు న్నామన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ముస్లిం మైనార్టీల అభివృద్ధికి పాటుపడాలని, పెరుగుతున్న నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఖమ్మం జిల్లాలో మున్నేరు ఉధృతికి ప్రజల ఆస్తుల తో పాటు ప్రాణాలు కోల్పోయారన్నారు. జెఐహెచ్ నాయకత్వం, కార్యకర్తలు ఖమ్మం ప్రాంతంలో తక్షణమే స్పందించి, భారీ వర్షాల వల్ల ప్రభావితమైన నివాసితులకు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు. మా బృందం ఆధ్వర్యంలో సుమారు 5 వేల మంది వరద బాధితులను పరిశీలించి రేషన్ కిట్లు, ఆహార ప్యాకెట్లను, పాత్రలు, మంచాలు, గృహవసతుల వస్తువులను పంపిణీ చేశామన్నారు. ఇళ్లు పాడైన బాధితులకు నివాస వసతి కూడా అందించామన్నారు. వరద బాధితుల వికలాంగులకు కొందరికైనా వీల్ చైర్లు అందించాలనుకుంట ున్నామన్నారు. హైదరాబాదు ప్రాంతంలోని జలాశయాల చుట్టూ అనధికారిక నిర్మాణాలను లక్ష్యంగా చేసుకొని చేపట్టిన కూల్చివేతలు ప్రజల్లో ఆందోళన, కోపాన్ని కలిగించాయని అన్నారు. సరస్సులు, నాళాలు, ప్రభుత్వ ఆస్తులను రక్షించడంలో ప్రభుత్వం హక్కు కలిగి ఉన్నప్పటికీ, పేద నివాసితుల పట్ల ప్రభుత్వం కఠిన వైఖరిని విడనాడి వారికి ఆశ్రయం కల్పించాలని జెఐహెచ్ కోరుతుందన్నారు. మెదక్ లో ఇటీవల జరిగిన మత పరమైన ఉద్రిక్తతల తరువాత, అసిఫాబాద్ జిల్లా జైనూరు పట్టణంలో మసీదులను లక్ష్యంగా చేసుకుని పవిత్ర ఖురాన్ ను అవమానపరిచిన సంఘటనలు, ముస్లింల వ్యాపారాలు, ఆస్తులను నాశనం చేసే కార్యక్రమాలు చేయడం చాలా బాధాకరమన్నారు. మతతత్వ శక్తులు సికింద్రాబాద్, జహీరాబాద్ ప్రాంతాలలో ఆందోళనలను వ్యాప్తి చేస్తున్నాయని, ఇలాంటి మతపరమైన సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకోవా లన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు చాలా అరుదుగా జరిగాయన్నారు. తెలంగాణ పోలీసులు శాంతి సామరస్యాన్ని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో జెఐహెచ్ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

2024 వక్ఫ్ (సవరణ) బిల్లుపై జెఐహెచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందన్నారు. ఈ బిల్లు మైనారిటీలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సవాల్ చేస్తోందన్నారు. వక్ఫ్ బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం అభినందనీయమని జెఐహెచ్ ప్రశంసిస్తోందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను కాపాడాలని అన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలు, దుర్వినియోగంపై ప్రభుత్వం కఠిన వైఖరి ప్రదర్శించాలన్నారు. సమసమాజ నిర్మాణంలో భాగంగా జర్నలిస్టులు మత సామరస్యాన్ని కాపాడుతూ.. కల్పిత వార్తలు, పుకార్లు, మత విద్వేష వార్తలను పూర్తిగా తొలగించడంలో వారి పాత్రను పోషించాల్సిందిగా జెఐహెచ్ కోరుకుంటుందన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం ద్వారానే ప్రజా సంక్షేమం ఏర్పడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో "జమాఅత్-ఎ-ఇస్లామీ హింద్ హైదరాబాద్ పట్టణ అధ్యక్షులు డాక్టర్ ముబషీర్ అహ్మద్, రాష్ట్ర మాజి కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, నిజాముద్దీన్, షేక్ రఫీ, ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# కప్పల బంధం గ్రామంలో ధాన్యం రాసి కల్లాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 25 :**



మండల పరిధి కప్పల బంధం గ్రామంలో ధాన్యం కల్లాల్ని కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ నీరజాదేవి ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు వానకాలం సీజన్లో దిగుబడి అయిన ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు అనువైన విధంగా కల్లాలకు స్థలాలు లేని కారణంగా స్థానికంగా పలువురు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు సాగర్ ఎడమ కాలువ పై కప్పల బంధం రెగ్యులేటర్ వద్ద ఖాళీగా ఉన్న స్థలాన్ని ఎంపిక చేసుకున్న స్థానిక రైతులు అక్కడ ఉన్న చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు చెట్లను తొలగించి సమాంతరంగా భూమిని చదును చేసేలా జెసిబి యంత్రాలను వారు ఉపయోగించారు ఈ సందర్భంగాఏ యం సీ మహిళా చైర్మన్ నీరజాదేవి ప్రభాకర్ చౌదరీ లు మాట్లాడుతూ కప్పల బంధం గ్రామంలో రైతులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి స్థలాలు ఏర్పాటు చేసుకోవటం అభినందనీయమని ఆమె అన్నారు ఇలా రైతులందరూ ముందుకు రావడం దీనిని చూసి ఇతర గ్రామాల రైతులు ఆదర్శంగా తీసుకోవాలని ఆమె కోరారు తెలంగాణ రాష్ట్ర సర్కారు తరపున త్వరలో ఏర్పాటు కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని రైతన్నలకు ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి గ్రామ స్థానిక యువ నాయకులు బీరవల్లి వేణుమాధవరావు భూక్యా శివకుమార్ నాయక్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి పెద్దబోయిన శ్రీనివాసరావు కర్నాటి పిచ్చిరెడ్డి శీలం నాగిరెడ్డి వడ్రానపు సత్యం జాస్తి వెంకటేశ్వరరావు గుర్రాల నర్సిరెడ్డి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మేము చాలా అన్ని విషయాలను సంతోషంగా తెలుసుకున్నాము.. థాంక్యూ సింగరేణి

## -మండలంలో ఉల్లాసంగా బతుకమ్మ ఆటపాటలతో ట్రైనీ కలెక్టర్లు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్25) ముందుగా సింగరేణి మండలానికి కృతజ్ఞతలు మండలంలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఉసిరికాయలపల్లి గ్రామంలో ఎంతో సంతోషంగా ఉందని ట్రైని కలెక్టర్లు అన్నారు. మంచి వాతావరణం చక్కటి అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ ఐసిడిఎస్ అధికారి అందరూ మంచి సహకారం అందించారని వారికి మా కృతజ్ఞతలు అని కలెక్టర్లు తెలిపారు.మండలంలో ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఉసిరికాయలపల్లి గ్రామంలో ఎంతో సంతోషంగా ఉందని ట్రైని కలెక్టర్లు అన్నారు.మంచి వాతావరణం చక్కటి అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ ఐసిడిఎస్ అధికారి అందరూ మంచి సహకారం అందించారని వారికి మా కృతజ్ఞతలు అని కలెక్టర్లు తెలిపారు. మండలంలోని ఉసిరికాయపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్లో,మన సింగరేణి మండలానికి విచ్చేసిన ట్రైనీ కలెక్టర్స్ ఐసిడిఎస్ హెల్త్,మహిళా సంఘం గ్రామస్తులతో ముఖా ముఖి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పథకాలపై వివరించడం జరిగింది. అలాగే ఐసిడిఎస్ అధికారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించడం జరిగింది.అలాగే కొత్త ట్రైనీ కలెక్టర్సు మహిళలందరితో బతుకమ్మ పాటలు పాడటం ఆడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్.దయామణి, ఎంపీడీవో సురేందర్ ఎంపీ ఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కమిషనరేట్ లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ: పోలీస్ కమిషనర్




**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఖమ్మం కమిష నరేట్లో అందు బాటులోకి వచ్చిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నేర న్యాయ వ్యవస్థ నిర్వహణలో విశ్వసనీయమైన శాస్త్రీయ సేవలను అందిస్తూ.. శాస్త్రీయ పరిశోధన రంగంలో స్థిరమైన పురోగతిని సాధిస్తున్న ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ని ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, మాహ బుబాబాద్, సూర్యాపేట జిల్లాలకు అందుబాటులో వుండేవిధంగా నగరం లోని జూబ్లీ పురా, ఎస్బీఐ బ్యాంక్ ఎదురుగా వున్న ప్రభుత్వ భవనంలో (Old DPRO office) ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ఏర్పాటు చేశారని తెలిపారు. హత్య, మానభంగం, దోపిడీ కేసుల్లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణం సంభవించిన మరణ కారణం తెలుసుకోవడం నేర దరా ్యప్తులో అతి ముఖ్యమైన అంశమని, ఇలాంటి కేసుల్లో వైద్యాధికారి శవాన్ని పరీక్షించి, కడుపులోని భాగాలు రక్తం, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపి ండాలు మొదలగు శరీర భాగాలు తీసి గతంలో వరంగల్ జిల్లా ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీకి పంపి వాటిని పరీక్షించేవారని, ఇప్పుడు ఖమ్మం ప్రాం తీయ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ విభాగంలో పనిచేసే నిపుణులు శాస్త్రీయ విజ్ఞానంతో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి నాలుగు జిల్లాల పోలీస్ అధికారులు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పెంట్యాల పుల్లయ్య అరెస్ట్‌కు మాజీ ఎంపీ నామ ఖండన



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ ను బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నామ పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పెంట్యాల పుల్లయ్య వారి కుటుంబం మొదటి నుండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్నారని అటువంటి వారి పై కక్ష సాధింపులో భాగంగా వేధించడం సరి కాదు అన్నారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ప్రజాస్వామ్య హక్కు అని నామ స్పష్టం చేశారు. ఈ హక్కులను అడ్డుకోవడం, నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించడం, ప్రజల గొంతుకగా నిలవడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ నేతల కర్తవ్యం అని వివరించారు. పెంట్యాల పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని నామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అనారోగ్యంతో యువకుడు మృతి (35)

## -కృష్ణ మృతి బాధాకరం

## -సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర

**సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన ముదిగొండ్ల కృష్ణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన నివాస గృహమైన తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో తుది శ్వాస విడిచారు కృష్ణ కు భార్య రేష్మా కూతుర్లు ఇద్దరు ఉన్నారు విషయం తెలుసుకున్న గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు బి ఆర్ఎస్ నేత గ్రామ నాయకులు నర్వనేని పెద్ద అంజయ్య మాజీ గ్రామ సర్పంచ్ మోదుగు సుబ్బారావు సిపిఎం పార్టీ నాయకులు ముదిగుండ్ల అంజయ్య సోంబత్తిని కృష్ణ మోదుగు వెంకయ్య తదితరులు కృష్ణ నివాస గృహానికి వెళ్లి కృష్ణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అందులో భాగంగా వారు మాట్లాడుతూ కృష్ణ ఆరోగ్యం పట్ల క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు కృష్ణ మృతదేహానికి నివాళులు అర్పించిన నేతల్లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు బిఆర్ఎస్ గ్రామ నాయకులు నర్వనేని పెద్ద అంజయ్య జొన్నలగడ్డ ప్రసాద్ జొన్నలగడ్డ బాలరాజు పురుషోత్తరావు రామకృష్ణ సిపిఎం పార్టీ నాయకులు ముదిగొండ్ల అంజయ్య సోంబత్తిని కృష్ణ మోదుగు వెంకయ్య బాగా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజ్ పుట్టినరోజు వేడుకలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–**



మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు పంబి సాంబశివరావు, పార్టీ నాయ కులతో కలిసి కమల్ రాజ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి శీలం కవిత,ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ ముల్పూరి శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీలు .రామకోటయ్య, సంక్రాంతి కృష్ణారావు, సగ్గుర్తి. కిషోర్,మాజీ సర్పంచులు కోట శ్రీనివాస రావు,యర్రమల భాస్కర్ రెడ్డి, మండల నాయకులు బాల రాఘవరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, శ్రీ పాలశెట్టి తిరుపతిరావు,కృష్ణారెడ్డి, యూత్ అధ్యక్షుడు కొండేపాటి సాంబశివరావు , షేక్ మస్తాన్ వలి, దేవరకొండ. రవి , ఇనపనూరి భాస్కర్,మోహన్ బాబు పాల్గొన్నారు

# కామేపల్లి ప్రాథమిక వైద్యశాల లోను ట్రైనీ ఐఏఎస్ అధికారుల సందర్శన



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కామేపల్లి మండలంలో ట్రైనీ ఐఏఎస్ అధికారుల బృందం పర్యటించింది. మండలంలోని పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్యం, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి శుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితమైన అభివృద్ధి పనులు..

## -సింగరేణిలో మహాసభలలో ప్రజాపోరాటాల రూపకల్పన..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్25 ) మండలంలోని అబివృద్ధి పనులు హామీలకే పరిమితమవుతున్నాయని తప్ప అమలుకు నోచుకోవటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు.అమరజీవి కామ్రేడ్ దమ్మాలపాటి వెంకటయ్యనగర్‌లోని కామ్రేడ్స్ భూక్య జగ్యా,రేపాకుల లాలయ్య గార్ల ప్రాంగణంలో నవంబర్ 10 న జరగనున్న సీపీఐ(ఎం) మండల మహాసభల సన్నహాక సమావేశం తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కారేపల్లి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీరు అంది స్తామన్న పాలకుల హామీ ఎప్పటికి అమలు అవుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఏజన్సీ మండలంలో సరైనా వైద్య సేవలు లేవనా న్నరు. 24 గంటల పీహెచ్‌సీ ఉన్న దానిలో మందుల కొరత వేధిస్తుందన్నారు. 108 వాహనం లేక వైద్యం అందక అవస్థలు పడుతున్నారన్నారు. విద్యపరంగా కారేపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, బీసీ హాస్టల్ సొంత భవనం, 50 పడుకల ఆసుపత్రి మంజూరు చేయాలన్నారు. సింగరేణి ఓసీ సోలార్ విద్యుత్ ప్లాంట్, ఏకలవ్య స్కూల్ లలో స్థానికులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ మాట్లాడుతూ గత పాలకుల తప్పిదాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సరి చేస్తూ ప్రజారంజక పాలను బాటలు వేస్తుందన్నారు. కారేపల్లి మండలంలో కావల్సిన అభివృద్ధికి తమ వంతు ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి మంజూరు చేయిస్తామన్నారు. ప్రజాస మస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తూ సీపీఐ(ఎం) నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందన్నారు. మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షి ంచారు.



ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు, భూక్య రంజిత్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, బానోత్ బన్సీలాల్, యనమనగండ్ల రవి, ముక్కా సీతారాములు, తుమ్మెాజు రామ్మూర్తి, కరపటి సీతారాములు, మద్దెల నాగయ్య, వల్లభనేని మురళి, ఎండి ఇస్మాయిల్, కేశగాని ఉపేం దర్, ముండ్ల ఏకాంబరం, కొండలరావు, బందేలి, శ్రీను, వెంకటేశ్వర్లు, బాలు, నాగేశ్వరరావు, భద్రయ్య, రాయమల్లు, పిచ్చయ్య, చందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విస్తరణకు కార్మిక సంఘాల సహకారం అవసరం

## -ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా ముందడుగు

## -గుర్తింపు, ప్రాతినిథ్య కార్మిక నాయకుల శిక్షణ ముగింపు సమావేశంలో సీఎండీ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-**

సింగరేణి సంస్థలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలతో పాటు కంపెనీ చేపడుతున్న వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక సంఘాల సహకారం ఎంతో అవసరమని సింగరేణి సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో శుక్రవారం జరిగిన గుర్తింపు, ప్రాతిని థ్య కార్మిక నాయకుల 4 రోజుల శిక్షణ శిబిరం ముగింపు సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రస ంగించారు. ఉదో్యగులు పూర్తి పనిగంటలు సద్విని యోగం చేస్తూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియె ాగించేలా చూడడంలో కార్మిక సంఘాలు కూడా తోడ్పాటు అందించాలన్నారు. ఈ ఏడాదికి నిర్దేశిత 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించ డానికి కార్మికులను మరింత చైతన్య పరచాలని సూచిం చారు. ఉత్పాదకత పెరిగితేనే సింగరేణికి భవిష్యత్తు ఉం టుం దన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో సింగరేణి సంస్థ 100 మిలియన్ టన్నుల లక్ష్యంగా ముందుకు పోతోందని, అలాగే వ్యాపార విస్తరణలో భాగంగా సోలార్ విద ్యుత్ ప్లాంట్లను ఏర్పా టు చేయడానికి సంసిద్ధమవుతుం దన్నారు.సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలకు కార్మిక సంఘాలు సంప ూర్ణ సహకారం అందించాల్సి ఉంటుందన్నారు. సింగరేణికి ఆర్థిక పరిపుష్టి కలిగించడం కోసమే వ్యాపార విస్తరణ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతను గణనీయంగా పెంచిన పక్షంలో కోల్ ఇండియా తరహాలో ఆధునిక టెక్నాలజీ, ఉత్పాదకత పెంపుదల వంటి అంశాలపై పరిశీలన జరపడానికి కార్మిక సంఘాల నాయకులను విదేశీ పర్యటనకు పంపించే విషయమై ఆలోచన చేస్తామని చెప్పారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ శిబిరం కార్మిక నాయకుల నాయకత్వ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడు తుందని భావిస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజకుమార్, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ జనక్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ ప్రసాద్ ప్రసంగించారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రామేశ్వరరావు స్వాగతం పలకగా కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం. సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవి ప్రసాద్, జనరల్ మేనేజర్ పర్సనల్ కవితా నాయుడు ఏజీఎం లక్ష్మీనారాయణ డీజీఎంలు అజయ్ కుమార్, రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సింగరేణి మానవ వనరుల అభివృద్ధి విభాగం, పారిశ్రామిక సంబంధాల విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ సీఎండీ సర్టిఫికెట్లను అందజేశారు.






# బెల్టుషాపులను నియంత్రించాలి

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-**



అశ్వారావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులు పై చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ఎక్సైజ్ సిఐ కి ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చిన అనంతరం రవి మాట్లాడుతూ నియోజవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించాలని, రాత్రి, పగలు అనే తేడా లేకుండా 24 గంటలు మద్యం బెల్ట్ షాపులలో అమ్ముతున్నారని అన్నారు. మద్యం వల్ల అధికంగా గ్రామీణ ప్రాంతాలలో యువత మత్తుకి బానిస అవుతున్నారని, చాలా కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని, గుడి పక్కన మరియు పిల్లలు చదువుకునే పాఠశాలల పక్కన నియోజకవర్గంగా వ్యాప్తంగా చాలా చోట్ల బెల్ట్ షాపులు ఉన్నయని అన్నారు. తక్షణమే ఎక్సైజ్ శాఖ స్పందించి బెల్టు షాపులను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కారం నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టైలు, బెల్టులు బ్యాడ్జీలు వాసవిక్లబ్ పంపిణీ



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-**

మండలపరిధిలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కొత్తగూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు, టైలు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ పొగాకు లక్ష్మీ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ కొత్తగూడెం అధ్యక్షుడు గుబ్బా శ్యామ్ గోపాల్, ప్రధాన కార్యదర్శి వల్లాల మణిదీప్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చెక్క ఫణీంద్ర కుమార్, సీనియర్ వాసవి సభ్యుడు చౌడవరపు దత్తు ప్రసాద్ ల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. వాసవి క్లబ్ సీనియర్ బాధ్యులు ముక్కా కనకేశ్వరరావు, చారుగుండ్ల శ్రీమన్నారాయణలు తమ దాతృత్వం చాటుకున్నారు. స్కూల్ హెచ్ఎం జ్యోతిరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, పాఠశాల టీచర్లు పద్మ, నీరజ షారోన్, ఎండిఎం వర్కర్స్ సరోజ, పార్వతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరి పొలాలలో సందర్శించిన శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని ఎర్రగడ్డ తండ లో వరి పంటను సందర్శించి న కృషి విజ్ఞాన కేంద్రం ,వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే. రవికుమార్, కుసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి బి. సరిత మరియు కూసుమంచి మండలవ్యవసా యఅధికారి శ్రీమతిఆర్.వాణి ,వ్యవసాయ విస్తరణ అధికారి మానస కూసుమంచి మండలంలోని ఎర్రగడ్డ తండ లో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలనీ,ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలనీ సూచించారు. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ, అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదనీ తెలిపారు.ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా అఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలనీ,పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలనీ సూచించారు.అలాగే వరిలో కంకి నల్లి ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది, నివారణకు స్పైరోమిసిఫెన్ 1 మీ.లి లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ తెలిపారు. కొన్ని పొల్లలో మానిపండు తెగలు కూడా ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది, నివారణకు ప్రోపికొనజోల్ 1 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలనీ సూచించారు.

## మాల మహానాడు పాదయాత్రలో పాల్గొన్న నియోజకవర్గ బాధ్యులు బొజ్జా రమేష్..






**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షుడు పుల్లం రవీంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన భద్రాచలం టు హైదరాబాద్ వేయి కిలోమీటర్ల పాదయాత్రలో అశ్వారావుపేట నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు బొజ్జా రమేష్ పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం నాయకులు ముంగమురుగి సీతారాంబాబు, బొజ్జా గాంధీ, పెంకి లక్ష్మణరావు, జక్కం సాయికుమార్, పింకీ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## టైం స్కేల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి



ప్రొఫెసర్ జానయ్యను కలిసిన వర్కర్లు

**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** సమస్యల పరిష్కారం కోసం దశాబ్దాలుగా వేచి చూస్తున్నా టైం స్కేల్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యను శుక్రవారం అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల టీం స్కేల్ వర్కర్లు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన జానయ్య టైం స్కేల్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. దశాబ్దాలుగా వర్కర్ల సమస్యలు మరుగున పడిన మాట వాస్తవమేనని వర్కర్లకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రొఫెసర్ జానయ్యకు టైం స్కేల్ వర్కర్లు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు మహమ్మద్ సాలార్, ఉమా రమేష్, తిరుపతి రెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బోధ నేత్ర పోస్టుల్లో ప్రాధాన్యతనివ్వాలి - మాగంటి వెంకటేశ్వరరావు..**

భవిష్యత్తులో జరిగే బోధ నేత్ర పోస్టుల్లో తగు ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయ విద్యాలయాలలో ఉన్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఆదుకోవాలని సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాగంటి వెంకటేశ్వరరావు ప్రొఫెసర్ జానయ్యను కోరారు. ఎన్నో ఏళ్లుగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

## టేకులపల్లిలో పర్యటించిన రాష్ట్రాల బిఎస్ఎన్ఎల్. సిసిఏ





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికాం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మొబైల్ టవర్ ఇంచార్జ్ ఆఫీసర్ ఎస్.తారాచంద్ సిసిఏ (కంట్రోలర్ అండ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ ) టేకులపల్లి మండలంలో శుక్రవారం పర్యటించినట్లు సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా టేకులపల్లి గ్రామపంచాయతీలో గల బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సర్వీసెస్ గురించి , మొబైల్ సిగ్నల్స్ పనితీరు గురించి తెలుసుకున్నార‌న్నారు. టేకులపల్లి మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలు మరింత మెరుగు పరచడం కోసం కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎంపీడీఓ రవీందర్ రావు, పంచాయతీ కార్యదర్శి దీప్తి, పంచాయతీ మాజీ సర్పంచ్ సరిత, బిఎస్.ఎన్.ఎల్ ఆఫీసర్లు బానోత్ సక్రు నాయక్, సుధీర్, బాలాజీ, అశోక్, ఉదయ్, శివరాంజీ, తదితరులు పాల్గొన్నారు.

## రూ.29 లక్షల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన





రూ.20 లక్షలతో నిర్మించిన శ్రీనగర్ జిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రతి గ్రామానికి మౌలికవసతులు కల్పించేవరకు విశ్రమించను

ముర్రేడు వాగుపై రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ముంపు సమస్యకు పరిష్కారం

జిపి నూతన కార్యాలయంతో ప్రజలను మెరుగైన సేవలు అందుతాయి

నాణ్యతతో నిర్మాణాలు చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలి

శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ, ఎదురుగడ్డ, గౌండ్ల రామవరం గ్రామాల్లో రూ. 29లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి డ్రైన నిర్మాణానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షల వ్యంతో నిర్మించిన శ్రీనగర్ కాలనీ గ్రామ పంచాయతి కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. ఇజిఎస్, డిఎమ్ఎఫ్టి, ఎస్డిఎఫ్ తదితర నిధులతో గడిచిన పదకుండు నెలలకాలంలో కోట్లాది రూపాయల వ్యతంతో రోడ్లు, డ్రైన్లు నిర్మించడం జరిగిందని, ప్రతిపాదనలు పంపిన అభివృద్ధి పనులను త్వరలో అనుమతులు లభిస్తాయని తెలిపారు. నూతనంగా శ్రీనగర్ గ్రామపంచాయతీకి నిర్మించిన కార్యాలయంతో ప్రజలు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. సాయిబాబా గుడి వద్ద నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణంతో ఆ ప్రాంతాలకు వరద ముంపు నుంచి నివారణ లభిస్తుందని, త్వరలో పూర్తిస్థాయిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. తహసీల్దార్ కె వి ప్రసాద్, ఎంపిడివో చలపతిరావు, పంచాయతి రాజ్ డిఈ రామకృష్ణ, ఎంపివో శ్రీనివాస్, ఏఈ శివలాల్ నాయకులు, ఇరిగేషన్ ఏఈ వెంకటస్వామి, ఎస్కె.సాబీర్ పాషా, కంచర్ల చంద్రశేఖర్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్ చాంద్, పెద్దబాబు, పూనెం శ్రీనివాస్, అన్వర్ పాషా, కోళ్ల పద్మ, జగన్, కల్లెం సత్యనారాయణ, ధనలక్ష్మి, రత్నకుమారి, బలరాంనాయక్, అర్జునరావు, బోళ్ల లక్ష్మరెడ్డి, బైకాని కృష్ణ, పూర్ణచందర్ రావు, ఉపేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాడి సాధించిన తెలంగాణలో ప్రజలకు 10 ఏళ్ల పాటు అన్యాయం జరిగింది





ఎమ్మెల్సీ కోదండరాం

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** నీళ్లు నిధులు ఉద్యోగాలు సాధన ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణ జేఏసీర, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కొట్లాట పోరాటం సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, కానీ నూతనంగా ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు ప్రజలకు ఉద్యమకారులకు ద్రోహం చేసిందని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ ఉద్యోగ జేఏసీ నేత పాల్వంచ కేటీపీఎస్ ఉద్యోగి కాటం సంజీవయ్య పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా కోదండరాం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ఒక్కడే పోరాడి తెలంగాణను సాధించలేదు ప్రజలంతా ఉద్యోగులంతా కలిసికట్టుగా చేసిన ఉద్యమం ఫలితంగానే తెలంగాణ సాధించామని కోదండరాం అన్నారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వంలో ఫోన్లు విని వెంటాడే నాయకులు ఉండేవారని ప్రజలకు ఎటువంటి రీచా లేకుండా అన్ని రకాల ఉద్యమాలను అణచివేసే దిశగా ప్రభుత్వం పని చేసిందని అన్నారు. కానీ నేడు ప్రజలు ఎన్నుకున్న నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తుందని మళ్లీ మన సంఘాల పునరుద్ధరణ జరుగుతుందని ఫోన్లో టాపిక్ లేదని ప్రజల జీవితాన్ని సుసంపన్నం చేసుకుందాం మనమంతా తిరిగి కంకణ భద్రం కావాలన్నారు. మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు రాజకీయాలు రెండు రకాలుగా ఉంటాయని అందులో మంచి రాజకీయాలు రెండవది చెడు రాజకీయాలు ఉంటాయని కానీ నేటి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు అనుకూలంగా పనిచేస్తుందని తెలిపారు. మారుమూల గ్రామాల పిల్లల సైతం కిన్నెరసాని లాంటి స్కూల్లో చదువుకుంటూ ఎంతో సంతోషంగా విద్యా గడిస్తున్నారని తెలిపారు. సంజీవయ్య లాంటి వ్యక్తి ఉద్యోగ విరమణ పొందిన ఇక ముందు జీవితంలో కూడా మరింత మార్పు రావాలని ప్రజలకు స్వేచ్ఛగా తన అభిప్రాయాల్ని వివరిస్తూ మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడంలో ఆయన శేష జీవితం గడపాలని కోదండరాం అన్నారు. ఈ సందర్భంగా సంజీవయ్య దంపతులను కోదండరాం సన్మానించారు. అనంతరం ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కేటీపీఎస్ యూనియన్లు పాల్వంచలోని పౌర సంఘాలు కోదండరామును ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ కోరిక బలరాం, విద్యుత్ కేంద్రాల సీఈలు, ఉద్యోగులు, ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి" పరీక్ష గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజికర్ న్యూస్) –** జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెంజిల్లా– జనవిజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెంజిల్లా లో నిర్వహించబోయే "చెకుముకి" పరీక్ష కు సంబంధించిన గోడపత్రిక ను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెకుముకి సంబురాలు విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహన,ఆసక్తిని పెంపొందించుతాయని కనుక ఉపాధ్యాయులు విద్యార్థుల లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు ప్రముఖ న్యాయవాది రమేష్ కుమార్ మక్కడ్, రాష్ట్ర కమిటి ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు, జిల్లా శాఖ అధ్యక్షులు వీరభద్రం, ప్రధాన కార్యదర్శి యం.మోహనరావు, ప్రత్యేక ఆహ్వానితులు కొల్లు నాగేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది బాబూరావు, ఇతర న్యాయ వాదులు పాల్గొన్నారు.

# అయోడైజ్ ఉప్పును 5 గ్రాములకే పరిమితం చేసేలా చూసుకోవాలి

**మేదరబస్తిలో ప్రపంచ అయోడిన్ లోపల రుగ్మతల నివారణ దినోత్సవం 2024**



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్)** – మున్సిపాలిటి పరిధిలోని మేదర బస్తి 19వ వార్డులో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ అయోడిన్ లోపల రుగ్మతల నివారణ దినోత్సవం- 2024 శుక్రవారం నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలలో ఉప్పులో అయోడిన్ శాతం ఎంత ఉంది. అయోడైజ్ ఉన్న ఉప్పును తినడం వలన మన శరీరంలో కలిగే మార్పులపై విద్యార్థులకు వివరించారు. అయోడిన్ లోపం వలన మహిళలో గర్భధారణ సమయంలో, బాల్యంలోనే హానికరమని, అయోడిన్ లోపం వలన తీవ్రమైన ప్రభావాలలో శిశు మరణాలు అధికమవుతాయన్నారు. అయోడిన్ లోపం వలన మెడలో వాపుకు కారణమయ్యే థైరాయిడ్ గ్రంధి విస్తీర్ణ లాంటి వ్యాధులు కలుగుతాయని, పిల్లలలో పెరుగుదల, మేధో అభివృద్ధి, మేధో వైకల్యం లాంటి లోపాలు జరుగుతుంటాయన్నారు. అయోడైజ్ ఉప్పును 5 గ్రాములకే పరిమితం చేసే విధంగా అందరూ చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు, యుపిహెచ్‌పి హాస్పిటల్ సఫాయి బస్తి సూపర్వైజర్ శారద, ఏఎన్ఎం అన్నపూర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలను వెంటనే తెరవాలి

**సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – జిల్లాలో పత్తి పంట కొనుగోలుకు సిసిఐ కేంద్రాలను వెంటనే తెరవాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశంలో వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ జిల్లా పూర్తి ఏజెన్సీ జిల్లా ఈ జిల్లాలో ఎక్కువగా గిరిజన ప్రజలు నిరక్షరాసులుగా ఉంటారన్నారు. వారు కష్టపడి పండించిన పత్తి పంటను గ్రామాల్లో మరి ముఖ్యంగా సుజాతనగర్ మండలం జూలూరుపాడు మండల కేంద్రాలలో ప్రవేట్ వ్యక్తులు కౌంటర్లు ఏర్పాటు చేసుకొని అమాయక గిరిజన ప్రజలను మీ పత్తికి ఎక్కువ ధర కల్పిస్తామని నమ్మబలికి వారి కౌంటర్ వద్ద కాటా అయిన తర్వాత పత్తి బాగోలేదని ధరను తగ్గిస్తూ గిరిజన రైతును మోసం చేస్తున్న సంబంధిత అధికారులు ప్రైవేట్ వ్యక్తులపై చర్యలు తీసుకోకుండా నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామాలలో వెలసిన పత్తి కౌంటర్లపై చర్యలు తీసుకొని రైతులను న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సిసిఐ కేంద్రాలు లేకపోవడం వలన కార్పొరేట్ వ్యవస్థలు విచ్చలవిడిగా గ్రామాలలో పత్తి కౌంటర్లు ఏర్పాటు చేసుకొని తక్కువ ధరలకి విక్రయిస్తున్నారని అలా విక్రయించడం వల్ల ఆరు కాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర రాక రైతు అప్పులపాలై ఆత్మహత్యకు దారి తీస్తున్నాడన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న ప్రతి కౌంటర్లను ఎత్తివేసి దళారీ వ్యవస్థను లేకుండా చేయాలన్నారు. ప్రభుత్వ పత్తికి 12,000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నాలు రాస్తారోకులు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోడ శీనునాయక్, బోడ గణేష్‌నాయక్, బానోతు మంజులాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జంపాల ప్రసాద్ , నీలం రామచంద్రయ్యల వర్ధంతి సభకు తరలిరండి



కాంపాటి పృథ్వి

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– విప్లవ విద్యార్థి ఉద్యమ నిర్మాత జంపాల ప్రసాద్, ప్రజా నాయకుడు, విప్లవ పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు నీలం రామచంద్రయ్యల 49వ వర్ధంతి సభను నవంబర్ 5 న ఇల్లందులో బారి సభను నిర్వహిస్తున్నామని ఈ సభకు ప్రస్తుత, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు.చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో శుక్రవారం బానోత్ నరేందర్ అధ్యక్షతన జరిగిన పి డి యస్ యూ ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి రక్తం తో తడిసిన బిగి పిడికిలి జెండాను అందుకొని ప్రశ్నల కొడవళ్లతో ముందుకు వస్తూ తెలుగు నేలపై విద్యార్థి ఉద్యమాలతో ప్రకంపనలు సృష్టించిన జంపాల ప్రసాదును అంతమొందించారని,విద్యార్థి ఉద్యమాన్ని నియంత్రించాలని ఆనాటి ఇందిరా రాజ్యం కుట్రలు పన్నిందన్నారు.విద్యార్థుల ప్రియమైన నాయకుడిని విజయవాడలో అరెస్టు చేసి ఇల్లెందు చీకటిగండ్ల అడవిలో చిత్రహింసలకు గురిచేసి 1975 నవంబర్ 5వ తేదీన పోలీసులు కాల్చి చంపారని తెలిపారు.జార్జి రెడ్డి రక్తం ఆరకముందే విద్యార్థులకు జంపాల దూరం కావడం తో విద్యార్థుల్లో వర్గ కసి రగిలిందన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య కై విద్యార్థి లోకం ఉద్యమిస్తూనే ఉందని అన్నారు.పి డి యస్ యూ అనేక మంది విద్యార్థులను సమీకరించి ప్రభుత్వాలు అనుసరించే విద్యార్థి వ్యతిరేక విధానాలపై గొంతెత్తి నినదిస్తూ ఉద్యమ జలపాతమై ముందుకు సాగుతుందన్నారు. పిడియస్‌యూ ఇచ్చిన స్ఫూర్తితో తమ చదువులను త్యాగం చేసి ప్రజా ఉద్యమాలకు అంకితమై పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రగతిశీల ఉద్యమాలవైపు విద్యార్థులను ప్రయాణింపజేసే విధంగా జంపాల ప్రసాద్ వర్ధంతి సభను ఇల్లందులో నిర్వహిస్తున్నట్లుగా ఆయన అన్నారు. ఈ సభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిడియస్‌యూ జిల్లా నాయకులు మునిగెల శివప్రశాంత్, పార్థసారథి, గంగాధర గణేష్, పిడియస్‌యూ గుండాల మండల నాయకులు హేమంత్, ఇల్లందు పట్టణ నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ అభివృద్ధికి అన్ని విధాల కృషి

**ఎమ్మెల్యే కూనంనేని.**



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – పాల్వంచ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నానని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కెటిపిఎస్ ఎస్ఈ సంజీవయ్య పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన సభకు ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, హైదారాబాద్ వెళ్లిన ప్రతి సారి ఎంతో కొంత ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తున్ననని తెలిపారు. అదేవిధంగా కేటిపిఎస్ కార్మికుల సమస్యలపై ఈపీఎఫ్ టు జీపీఎఫ్ కానీ ఆర్టిజెన్లను రెగ్యులరైజ్ చేయాలని, పాల్వంచలో 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండు ప్లాంట్ల ఏర్పాటు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాలపై ప్రభుత్వం కూడా సానుకూలంగా ఉందని, మనమంతా త్వరలోనే శుభవార్త వింటామని ఆశిస్తున్నానని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అడుసుమిల్లి సాయిబాబా, విసంశెట్టి పూర్ణ చందర్ రావు, సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా పాదయాత్ర వాల్ పోస్టర్ విడుదల

**వర్గీకరణకు వ్యతిరేకంగా పాదయాత్ర జయప్రదం చేయండి**

**బుడిపుడి ప్రభాకర్**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జూలూరుపాడు మాలమహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మాలల పాదయాత్ర వాల్ పోస్టర్ ను విడుదల చేసారు. మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షులు బుడిపుడి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఎస్సీ,ఎస్టి కులాలను విభజించడం వల్ల అణగారిన కులాలు భవిష్యత్తు అంధకారంలో పడుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ తో ఉప కులాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.ఐక్యంగా ఉన్న ఎస్సీ,ఎస్టీ కులాలను విభజించు,పాలించు అనే సూక్తి కేంద్రం చేసిన్న కుట్రలోని భాగాన్ని దళిత సమాజ ప్రజలు గుర్తించాలన్నారు. వర్గీకరణ చేయాల్సిన పరిస్థితులు ఉంటే ముందుగా న్యాయ వ్యవస్థ లోనే వర్గీకరణ చేయడం మొదలుపెట్టాలన్నారు. ఎస్సి వర్గీకరణ విషయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలన్నారు.లేనియడల మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కేంద్రాన్ని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ను జయప్రదం చెయ్యాలని ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు ఇల్లంగి తిరుపతి, గడి దేశి కాంతయ్య, పోతురాజు రామారావు, బుడిపుడి ప్రతాప్, కల్లోజి రవికాంత్, లాజర్, రమేష్, సామెల్, పనితీ వెంకటేశ్వర్లు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు పాదయాత్ర దిగ్విజయం

**మాల మహానాడు జిల్లా బాధ్యుడు పరమ ప్రభాకర్**



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** – ఎస్సీల వర్గీకరణకు వ్యతిరేకంగా జాతీయ మహానాడు, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో పాదయాత్రను ఉమ్మడి జిల్లా మాల మహానాడు ప్రచార కోకన్వీనర్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట రమణమూర్తి సారథ్యంలో సాగుతున్న పాదయాత్రకు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు బ్రహ్మరథం పట్టడం పట్ల, జిల్లా మాల మహానాడు పాదయాత్ర బాధ్యులు, పరమ ప్రభాకర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం భద్రాచలం కేంద్రంగా, అంబేద్కర్ సాక్షిగా పాదయాత్రను ప్రారంభించి, సారపాక, రెడ్డిపాలెం, బూర్గంపాడు, వివిఎం బంజర, పాల్వంచ కొత్తగూడెం మీదుగా ఈనెల 27న టేకులపల్లిలో ప్రవేశిస్తుందని తెలిపారు. పాదయాత్రకు పినపాక, ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి పరిధిలోని మాల కమ్యూనిటీ అధ్యక్షులు బాధ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, సంఘీభావం తెలపాలని కోరారు. అదే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా శ్రేష్టమైన పాదయాత్ర 35 రోజులుగా వేయి కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాల మీదుగా డిసెంబర్ 01 నాటికి ముగుస్తుందని అనంతరం డిసెంబర్ 16న హైదరాబాదులోని మహా సంగ్రమ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమాలను అందరూ సమిష్టిగా దిగ్విజయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కబడ్డీ పోటీలను దిగ్విజయం చేసేందుకు సమిష్టిగా కృషి చేయాలి





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – ఈ నెల 28 తేది నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ప్రారంభమయ్యే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను దిగ్విజయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంత్రి పొంగులేటి అభిమానులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న పిలుపునిచ్చారు. విద్యానగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 28 తేదీ సాయంత్రం ఓల్డ్ బస్ డిపో నుండి ప్రకాశం స్టేడియం వరకు ర్యాలీ ఉంటుందని అనంతరం పోటీలు ప్రారంభమవుతాయన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రకాశం స్టేడియంలో గతంలో ఎన్నో క్రీడా పోటీలు నిర్వహించిన ఘనత ఉందని కాలక్రమేణ ఆ పరిస్థితి లేదని, మళ్ళీ పిఎస్ఆర్ ట్రస్ట్ తరపున గతంలో వాలిబాల్ పోటీలు, నేడు కబడ్డీ పోటీలను నిర్వహించడం శుభపరిణామమన్నారు. క్రీడాకారులకు ఆటే జీవితమన్నారు. జిల్లా క్రీడారంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో నాణ్యమైన చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తర్ఫీదునిచ్చెలా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ద్వారా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు తలుగుఅనిల్, పరమేష్ యాదవ్, సీనియర్ నాయకులు రాయల శాంతయ్య, సుందర్ రాజ్, సుందర్ లాల్ కోరి, బాల ప్రసాద్ పాసి, లక్ష్మణ్ అగర్వాల్, మహిళ నాయకురాళ్లు హైమావతి, వాణిరెడ్డి, రమాదేవి, సుప్రియ, శాంతి, మైనారిటీ నాయకులు మహ్మద్ గౌస్, బిడిపిఎస్ సలీమ్, అయూబ్ ఖాన్, జానీ భాయ్, రామవరం శ్రీను, రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆశ్రమానికి మైకు వితరణ




కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక బస్టాండ్ సమీపంలో ప్రజా కవి జయరాజ్ ఆధ్వర్యంలో నడుస్తున్న, సింగరేణి సాహితీ, సాంస్కృతిక, వికాస, యోగ కేంద్రం (ప్రకృతి ఆశ్రమానికి) సింగరేణి అధికారులు హ్యాండ్ మైక్ ను వితరణగా అందించారు. శుక్రవారం సాయంత్రం ఆశ్రమం కో-ఆర్డినేటర్ సుగుణ రావుకి అందజేశారు. మైక్ సెట్ వితరణ చేసిన వారిలో జియాలజీ డివిజియం ఎం. చంద్రమౌళి, డ్రిల్లింగ్ డిప్యూటీ జీఎం డి. గోవర్ధన్ రావు, జియాలజీ డిప్యూటీ జీఎం బి. వీర్రాజు, జియాలజీ డిప్యూటీ జీఎం ఎస్. శ్రీనివాస్, ఎక్స్ప్లోరేషన్ సూపర్డెంట్ వి. సుమన్ లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు ఆశ్రమం ద్వారా జరుగుతున్న సేవలను తెలుసుకొని, ఆశ్రమ సభ్యులను, నిర్వాహకులను అభినందించారు.

# సేవభారతి ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్స్

**1నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉచిత బోధన**

**అనుభవజ్ఞులైన బోధన వాలంటీర్లు కావలెను**

**నవంబర్ 1 నుంచి కార్యక్రమం ప్రారంభం**




కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల బస్తీలలో సేవభారతి ఆధ్వర్యంలో1 నుంచి10 వ తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ సెంటర్ ప్రారంభిస్తున్నట్లుగా సేవ భారతి నిర్వాహకులు శుక్రవారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం పరిధిలోని ప్రతి ఒక్క బస్తీలలో ఒక సెంటర్ ఏర్పాటు చేసి ఆ బస్తీలో పరిధిలో ఉన్న 1 నుంచి 10 వరకు చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు అనుభవం ఉన్న వాలంటీర్లతో బోధన చేయించి విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచి ,మెరుగైన ర్యాంకుల సాధన కోసం వారి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్ది బంగారు భవిష్యత్తుకు బాట వేసేందుకు సేవా భారతి కృషి చేస్తుందన్నారు. కావున సేవా భారతిలో సేవ చేయాలనుకునే వాలంటీర్లు బస్తీల వారిగా వారి ఇంటి వద్ద కానీ స్థానిక సెంటర్ వద్ద కానీ రోజుకు 2 గంటలు పిల్లలకు ఉచితంగా ట్యూషన్ చెప్పినవారికి నెలకి రూ.1500ల చొప్పున గౌరవ వేతనం వాలంటీర్లకు ఇవ్వనున్నామని తెలిపారు. వాలంటరీగా ఆసక్తి కలవారు ,ఈ కింది నెంబర్లను సంప్రదించాల్సిందిగా సేవా భారతి ఆర్గనైజేషన్ తెలిపారు . ఈ కార్యక్రమంలో సేవభారతి ప్రెసిడెంట్ సరంజన్ అగర్వాల్, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ పాతూరి విఠల్, ఇన్చార్జి వీర్రబ్రహ్మం పాల్గొన్నారు. ఆసక్తి కలవారు 9603172173,9396939495 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

# జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి జిల్లా జైలు సందర్శన




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఖమ్మం జిల్లా జైలు ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఉమ్మడి జిల్లా ఖైదీల స్థితిగతులను అడిగి తెలుసుకొని వారి సందేహాలకు తగిన సలహాలను సూచనలను చేసి వారికి న్యాయ చైతన్యం కల్పించారు. భానుమతి మాట్లాడుతూ ఎవరైనా అర్హులైన విచారణ ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీని తగు జమానతులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టలేనట్లయితే అట్టివారికి అండర్ ట్రైల్ ప్రిజనర్స్ రివ్యూ కమిటీ ద్వారా తగు సహాయ సహకారాలను అందింప చేస్తామని, అదే విధంగా విచారణ ఖైదీలు తమ తమకేసులలో న్యాయవాదిని నియమించుకొనే స్తోమత లేని వారికి న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రభుత్వ న్యాయవాదిని నియమింప చేస్తామని ఈ విధంగా విచారణ ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సహాయం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పట్టపల్లి నిరంజన్ రావు ఖమ్మం జిల్లా జైలు సూపరింటెండెంట్ ఏ. శ్రీధర్, జైలరు జి లక్ష్మీనారాయణ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు





ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

కొత్తగూడెం సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)– ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. దీనిలో భాగంగా శుక్రవారం అయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్నత పాఠశాల సుజాతనగర్, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల చుంచుపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, చుంచుపల్లి ఉమెన్స్ కా డిగ్రీ ,జూనియర్ కాలేజీలు రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఏ హెచ్ ఎస్ పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ పాల్వంచ సోషల్ వెల్ఫేర్ గురుకులం పాల్వంచ కేజీబీవీ పాల్వంచ లను సందర్శించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. తన ఐదున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా చేసిన పనులను నిబద్ధతను ఎమ్మెల్సీ డెవలప్మెంట్ ఫండ్ ఖర్చుల వివరాలను తెలియజేస్తూ... విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలన్న ,కాపాడాలన్న ప్రశ్నించే తత్వం గల, సిద్ధాంతం పై పనిచేసే వ్యక్తినైన తను మరొకసారి పోటీ చేస్తున్న సందర్భంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయుల, అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా అధ్యక్షులు బి. కిషోర్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కృష్ణ జిల్లా కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్లు బి.బిక్కు ఎం.రాజయ్య ,ఎం. పద్మారాణి డి.తావుర్య ,మండల బాధ్యులు పాషా, యం .రామదాసు రాములు ,శంకర్ ,వరలక్ష్మి, అక్బర్ ,మణిరాం గాంధీ, జానకి పాల్గొన్నారు.

# 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

**ఎమ్మెల్యే కూనంనేని విజ్ఞప్తితో సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ హెచ్ఎండిఏ తరహాలో కొత్తగూడెం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (కుడ) ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీవో నెంబర్ 177 జారీ అయ్యింది. 'కుడ' ఏర్పాటుతో కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంగా ప్రభుత్వం జీవో జారీచేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు పారిశ్రామిక ప్రాంతాలుగా రోజురోజుకు విస్తరిస్తున్నాయని, షెడ్యూల్ భూములు, సింగరేణి, ఇతర పరిశ్రమల భూములు ఎక్కువగా ఉండటంతో 'కుడ' ఏర్పాటు వలన ఈ ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలను అభివృద్ధిలో మహానగరాలకు ధీటుగా అభివృద్ధి సాధించాలంటే 'కుడ' ఏర్పాటు తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి 'కుడ'ఏర్పాటుకు ఆమోదం తెలిపి జీవో జారీచేసింది కూనంనేని తెలిపారు. అనతికాలంలో జంట పట్టణాలతోపాటు నియోజకవర్గం ఊహించని రీతిలో అభివృద్ధి సాదిస్తుందని, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి సాధించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. తన విజ్ఞప్తిపై స్పందించి 'కుడ' ఏర్పాటుకు జీవో జారీచేసిన ప్రభుత్వానికి కూనంనేని అభినందనలు తెలిపారు.

# రాజేష్‌ను అభినందించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రాజేష్ ను అభినందించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కు విచ్చేసిన గవర్నర్ ను కలిసిన రాజేష్ తాను ఆర్ట్ వేసిన చిత్రపటాన్ని గవర్నర్ కు బహుకరించారు. చిత్రపటాన్ని చూసిన గవర్నర్ చిత్రపటం బాగుందని, చాలా బాగా ఆర్ట్ వేసావని రాజేష్ ను అభినందించారు. చక్కని ఆర్ట్ వేసి గవర్నర్ కి బహుకరించడం అభినందనీయం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, డీపీఆర్వో హస్సేన్, జిల్లా అధికారులు, కవులు కళాకారులు పాల్గొన్నారు.

## టియూసిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరాంకి వినతి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కొత్తగూడెం వచ్చిన ఎమ్మెల్సీ కోదండరాంకి టియుసిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం సతీష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాల పెంపుదలకై ప్రభుత్వంతో మాట్లాడాలని, 22 జీవోను గెజిట్ చేసే విధంగా చూడాలని. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సంస్థలో ఉన్న కాళీ క్వార్టర్స్ ఇప్పించే విధంగా చూడాలని కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో చరవసోపాలని కోరారు. దీనిపై కోదండరాం స్పందిస్తూ కార్మికుల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడతానని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టియుసిఐ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు పెద్దబోయిన సతీష్. టియుసిఐ జిల్లాసహాయ కార్యదర్శి వై గోపాలరావు. నాయకులు ఎం చంద్రశేఖర్.రాజశేఖర్. మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ధర్మ తదితరులు ఉన్నారు.

## సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు

### మూడో రోజు ముఖ్య అతిథిగా హాజరైన సి అండ్ ఎం డి బలరాం నాయక్.




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు సింగరేణి యాజమాన్యం, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్ లో అక్టోబర్ 23 నుంచి 26 వరకు జరుగు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మూడోవ రోజు ముగింపు కార్యక్ర మానికి సింగరేణి సి అండ్ ఎం.డి బలరాం నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో సంస్థ డైరెక్టర్ ఫా జి.వెంకటేశ్వర్ రెడ్డి , సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి నాయకులు జనక్ ప్రసాద్ తో పాటు నాయకులు ఎల్.ప్రకాశ్, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోషం, జీగురు రవిందర్, ఎం.రాంచంద్రారెడ్డి, భాజీసైదా, కె.మల్లికార్జున్, రమణ మూర్తి తో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఇండియా వారి మైనింగ్ డివిజన్ కు సంబంధించిన విధివిధానాలు, సింగరేణి లో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యం తో అనుసరించవలసిన విధి విధానాలు తదితర అంశాల పై నాయకులకు శిక్షణ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా కు చెందిన లెక్చరర్ లు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ స్థలాన్ని పరిశీలించిన సింగరేణి అధికారుల బృందం

### సింగరేణి సంస్థ సహకారంతో బస్ షెల్టర్ ఏర్పాటు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో శుక్రవారం సింగరేణి అధికారుల బృందం బస్ షెల్టర్,పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలన చేసారు.బస్ షెల్టర్,పబ్లిక్ టాయిలెట్స్ కు అనువైన ప్రదేశం కొరకు సర్వే నిర్వహించారు. శుక్రవారం సింగరేణి కాలరీస్ కంపెనీ అడిషనల్ జనరల్ మేనేజర్ (ఏజీఎంసివిల్ )రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం పర్యటించారు. దింతో ఎన్నో ఏళ్లపాటు మండల పరిసర ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పబ్లిక్ టాయిలెట్స్,బస్ షెల్టర్ సమస్య తీరనుంది. గత మంగళవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు పబ్లిక్ టాయిలెట్స్ బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రాలు అందజేశారు. వినతి పత్రం అందుకున్న ఎమ్మెల్యే అతి త్వరలోనే పబ్లిక్ టాయిలెట్స్ బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి కాలరీస్ కంపెనీ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ప్రజా సమస్యలు తీరేందుకు మార్గం సుగమం చేశారు. పబ్లిక్ టాయిలెట్స్, బస్ షెల్టర్ నిర్మించాలని సూర్య దినపత్రిక గురువారం కథనం ప్రచురించింది.సూర్య దినపత్రికలో కథనం వచ్చిన మరుసటిరోజే సింగరేణి సంస్థ ప్రతినిధులు మండల కేంద్రంలో పర్యటించడం విశేషం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగి లాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహా రావు, గోపు రామకృష్ణ నాయుడు, పి ఆర్ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంజిత్ కుమార్ నియామకం

### నియామక పత్రాన్ని అందించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా మంద రంజిత్ కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లో మాలమహానాడు జాతీయ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రంజిత్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైనట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జీ చెన్నయ్య ప్రకటించి నియామక పత్రాన్ని అందచేసారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలురుపాడు మండలానికి చెందిన మంద రంజిత్ కుమార్ తెలంగాణ మలిదశ ఉద్యమం పాల్గొన్నారు. జేఎన్టీయుహెచ్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా విద్యా రంగ సమస్యలపై, సామాజిక ఉద్యమాల్లో ముందుండి పోరాటం చేస్తూ,దళిత హక్కుల కొరకు పోరాటం చేస్తున్న మంద రంజిత్ కుమార్ ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసామని జాతీయ అధ్యక్షులు చెన్నయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద రంజిత్ కుమార్ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బూరుగు వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాల మహానాడు సవాలు చేసిందని, రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు మాలలకు వ్యతిరేకంగా ఉందని,తీర్పును పునఃపరిశీలన చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల్లో ఎస్సీ వర్గికరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరచి,మాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి భవిష్యత్తులో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తానని రంజిత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నూతనంగా నియమితులైన రంజిత్ కుమార్ కు పలువురు రాజకీయ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

## కార్మిక సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టండి

### సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల ముందు కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సిఐటియు రాష్ట్రకార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటి సమావేశంలో మధు మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం కార్మిక సమస్యలను పరిష్కారం చేయలేదని విమర్శించారు. ఎన్నికలముందు తాము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతాని ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు మర్చి పోయిందన్నారు. సకాలంలో వేతనాలు కూడా చెల్లించటంలేదని అన్నారు.సింగరేణి కాంట్రాక్టు కార్మికులవేతనాలు పెంటంవల్ల ప్రభుత్వానికి ఒక్కా పైసా ఆర్థిక భారం లేదని అయినప్పటికి లేతనాలు ఎందుకు పెంచటంలేదని ప్రశ్నించారు.హాస్టల్ వర్కర్లకు 20నెలలుగా వేతనాలు లేక పస్తులుంట్టున్నారని ఈవిషయం మంత్రులకు చెప్పినా స్పందించటం లేదన్నారు.స్కీమ్ వర్కర్లకు,పంచాయితీ కార్మికులకు వేతనాలు సకాలంలో రాక పండుగ నాడుకూడా పస్తులుండే పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తుందని విమర్శించారు.హైడ్రా,మూసి సుంజరీకరణ,చెరువుల పునరుద్ధరణ పేరుతో ప్రభుత్వం కార్మికుల సమస్యలను మరుగున పడేస్తుందని అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టోలో కార్మికులకు రూ 18వేలు – జీతం,మల్టిపర్పస్ విధానం రద్ధు, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలపెంపు,షెడ్యూల్డు పరిశ్రమ ల కార్మికుల కనీస వేతనాల జిఓల పునరుద్ధరణ వంటి హామీలను అమలు కార్యచరణ ప్రకటించాలని సిఐటియు డిమాండ్ చేసింది. కేంద్రప్రభుత్వం రాష్ట్రాల హక్కులు కాలరాస్తుంటే అదే కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్ర లో అమలు చేస్తూ బీజేపీ విధానాలతో కాంగ్రెస్ రాజి పడుతుందని అన్నారు.బీజేపీ అనుసరిస్తున్న ప్రైవేటికరణ, మనువాద సిద్ధాంత విధానాలపై కార్మికవర్గం ఐక్యాంగా పోరాటలకు సిద్ధం కావాలను పిలుపు నిచ్చారు. ఈసమావేశానికిసిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ కోశాధికారి జి. పద్మ, నాయకులు గద్దల శ్రీను అర్జున్, నభి, వీరన్న,కె.సత్య ,దుర్గమ్మ, భూక్యరమేష్, జాకబ్, సుశీల, నిమ్మల మధు సుల్తానా, నాగరాజు,ఝాన్సీ, టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రష్యా విప్లవ విజయవంతంలో లెనిన్ ఆచరణ అనుసరణీయమైనది : కెచ్చల రంగారెడ్డి






**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** రష్యా విప్లవ విజయవంతంలో లెనిన్ రాజకీయాలు, తన ఆచరణ నేటికీ అనుసరణీయమని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో లెనిన్ శత వర్ధంతి సంవత్సర సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ సోవియెట్ రష్యాలో జార్ చక్రవర్తుల పాలన కూల్చి రష్యా విప్లవాన్ని విజయవంతం చేసిన దాంట్లో లెనిన్ గొప్ప పాత్ర పోషించాడని కొనియాడారు.రష్యా విప్లవ నాయకుడుగా 1917లో జరిగిన అక్టోబర్ విప్లవం విజయవంతం తర్వాత ,రష్యన్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ 'బోల్షెవిస్ట్ రష్యా' కు దేశానికి మొదటి అధినేతగా 1922వరకు ఆ పదవిలో కొనసాగాడన్నారు. దేశాధినేతగా ఉన్న లెనిన్ సామాన్యమైన జీవితాన్ని గడిపి, ముందు తరాలకు ఆదర్శవంతంగా నిలిచాడని అన్నారు.1905లో రష్యా విప్లవం విఫలమైనప్పుడు లెనిన్ నిరాశ చెందలేదని, రష్యా విప్లవం విజయవంతం కోసం తీవ్రంగా కృషి చేశాడని కొనియాడారు. లెనిన్ కృషి తో రష్యాలో అక్టోబర్ 25న విప్లవం విజయవంతం జరిగిందని అన్నారు.భారతదేశంలో మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచన విధానంతో విప్లవ కమ్యూనిస్టులు విప్లవ విజయవంతం కోసం కృషి చేయాలని రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,కెచ్చల కల్పన, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలి అనుకుంటే ..?

**-ఈ కొత్త బిచ్చగాళ్లకు అయ్యే పని కాదు..!**
**-అధికారం ఉంది కదా.. అని ఇష్టం వచ్చినట్లు చెలరేగితే.. భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తారు...**
**-ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతుండడంతో క్రియాశీలకంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులపై తప్పుడు కేసులు బనాయింపు..!**
**-కేసుల పేరిట భయభ్రాంతులకు గురిచేయాలనుకుంటే.. మీ పొరపాటే.. బిఆర్ఎస్ పార్టీకి కేసులు.. పోలీస్ స్టేషన్లు కొత్తేమీ కాదు..**
**-స్వామి మాలలో ఉన్న వ్యక్తిని ఎవరి ప్రోద్బలంతో ప్రైవేట్ వెహికల్ లో పెంట్యాల పుల్లయ్య గారిని అత్యవసరంగా అరెస్టు చేయాల్సి వచ్చిందో మధిర నియోజకవర్గ ప్రజలకు తెలుసు..**
**-అధికారం ఎవరికి శాశ్వతం కాదు..**
**-పోలీసు ఉన్నతాధికారులు హుందాతనంతో పని చేయాలి.. ఎవరి మెప్పు కోసమో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులతో మీ అధికారాన్ని చూపిస్తే .. భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు..**
**తస్మాత్ జాగ్రత్త..!!**

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం జిల్లా ప్రగతికి ముగ్గురు మంత్రులు అభివృద్ధిలో పోటీ పడతారు అనుకుంటే.. కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై కేసులు పెట్టడం లోనే పోటీ చూపిస్తున్నారు..-నాడు ప్రతిపక్ష నాయకుడిగా భట్టి విక్రమార్క రాష్ట్రంలో ఎంత స్వేచ్ఛ అనుభవించారో.. తెలంగాణ సమాజానికి తెలియదా..?-6 గ్యారెంటి పథకాలు ఏమయ్యాయి అని ప్రశ్నిస్తే.. పాలేరు, ఖమ్మం %ద% మధిర నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులపై కక్ష సాధింపులు మొదలుపెట్టారు..-కొత్త పథకాలు ఏమైనా పైలెట్ ప్రాజెక్టు మధిర నియోజకవర్గంలోనే అంటూనే.. ప్రతిపక్ష నాయకుల పై కేసులు పెట్టడం కూడా పైలెట్ ప్రాజెక్టు గా కొనసాగిస్తున్నారా..? డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలి..ఉపముఖ్యమంత్రి గారి ప్రధాన అనుచరులు రైతు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించినప్పుడు.. విద్యుత్ ఘాతంతో చనిపోయిన రైతుకు మద్దతుగా నిలిచినందుకు చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య పై అక్రమ కేసు బనాయిస్తారా..? ఇదెక్కడి న్యాయం..! ప్రజల పక్షాన పోరాడే స్వేచ్ఛ ప్రతిపక్షానికి లేదా..?డిప్యూటీ సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న తన నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన భూమిని కబ్జా చేస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి నేటికీ న్యాయం జరగలేదు..?




విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మధిర నియోజకవర్గంలో రైతును పొట్టన పెట్టుకున్న సంఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలి.. వెంటనే వారి శాఖ ద్వారా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి.. ప్రజావ్యతిరేకతతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకుల గొంతును నొక్కి రాజ్యమేలాలి అనుకుంటున్నారు.. ఇలా అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు రాష్ట్రంలో అధికారంలో ఉండే అవకాశం లేదు.. ప్రజలు రోడ్లపై నిలదీసి తరుముతారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో అన్ని వర్గాల ప్రజలు సతమతమవుతున్నారు.. అధికారం చేపట్టిన అతి తక్కువ సమయంలోనే ప్రజలు చీదరించుకునే స్థితిలో ఉంది ఈ ప్రభుత్వం..

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మధిర నియోజకవర్గ ఇంచార్జి మరియు మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: బిఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నేతల తీరును తీవ్రంగా ఖండించారు.. అధికారం పార్టీ నాయకుల ఒత్తిడితో పోలీసు వ్యవస్థ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే... భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రజావ్యతిరేకత కూడబెట్టుకున్న తీరుతో మండల స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రజలతో మమేకమవుతున్న విధానాలతో తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే.. పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ పోలీసులకు ఫ్రెండ్లీ పోలీస్ గా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా కేసీఆర్ గారు వారి కీర్తిని పెంచే విధంగా పాలనను కొనసాగించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నాయకులు పోలీసులను తప్పుడు కేసులకు ప్రోత్సహిస్తూ... జిల్లాలో ఎప్పుడు లేని నూతన సంస్కృతికి తెరలేపుతున్నారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తన భూమిని కబ్జా చేస్తే ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి నేటికీ






న్యాయం జరగలేదు..? విచారణలో నిజాలు తేలినప్పటికీ చనిపోయిన రైతు పొలానికి ఇప్పటికీ హద్దులు పెట్టలేదు. అలాగే విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో మధిర నియోజకవర్గంలో రైతును పొట్టన పెట్టుకున్న సంఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలి.. వెంటనే ఆ శాఖ ద్వారా చనిపోయిన ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి అని తమ పార్టీ ద్వారా వారు డిమాండ్ చేశారు.కేసు వివరాలను అడిగి తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారి పోలీస్ కమిషనర్ గారికి ఫోన్ చేస్తే... కనీసం స్పందించరా...? ఎవరికి కనుసైగల్లో పోలీసు వ్యవస్థ పని చేస్తుందో తెలుస్తుంది. ఇల్లందు టౌన్ ఎస్సై యూనిఫామ్ వేసుకుని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోరం కనకయ్య కాళ్లపై పడడం సిగ్గుచేటు..!! యావత్ పోలీస్ వ్యవస్థ తలదించుకోవాల్సిన నీచమైన చర్య కాదా...?ఎవరికి ఊడిగం చేస్తున్నారు.. ఎవరికి అధికారం శాశ్వతం కాదు.. ప్రజలు కష్టపడ్డ సొమ్ముతో జీతాలు వస్తున్నాయి అనే విషయాన్ని మర్చిపోవద్దు.. ఎవరెన్ని ఒత్తులు చేసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే.. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతాధికారులకు పట్టిన గతి మీకు పడుతుంది తస్మాత్ జాగ్రత్త..కాంగ్రెస్ పార్టీ నాయకుల అడుగులకు మడుగులు అంటుతున్న అధికారులు హుందాతనంతో వివరించే అధికారులను చూసి నేర్చుకోవాలని హితవు పలుకుతున్నాం అని వారు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, తెలంగాణ ఉద్యమకారులు, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, లీగల్ సెల్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-**
మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం జరిగిన ఓ నిశ్చితార్థ వేడుకలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పట్టణంలో నాయకులు తాడేపల్లి రవి సోదరి శ్రావణి-సాయితేజల నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న తాటి కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు, మోహన్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఖరీఫ్ రుణాలు అందించిన సొసైటీ అధ్యక్షుడు అనుమోలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని అయ్యవారి గూడెం సొసైటీ పరిధిలోని రైతులకు సొసైటి చైర్మన్ అనుమోలు సాంబశివరావు శుక్రవారం ఖరీఫ్ రుణాలను ఎర్రుపాలెం సహకార సంఘ బ్యాంకులో అందించారు.ఈ సందర్భంగా అనుమోలు సాంబశివరావు మాట్లాడుతూ అయ్యవారిగూడెం సొసైటీ పరిధిలో 2024 సంవత్సరానికి గాను రుణమాఫీ పొందిన 29 మంది రైతులకు 27,38, 666 రూపాయలను,అదే విధంగా సొసైటీ పరిధిలో గతంలో లోను తీసుకున్న పాత సభ్యులకు 30 లక్షల 50 వేల రూపాయలు, మొత్తం కలిపి 57,88,666 రూపాయలు రుణాలుగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెనేజర్ దివ్య,అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషివేర్ మౌనిక,జానీ,సంఘ కార్యదర్శి మోహనరావు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల వన సమారాధన వన భోజనం కార్యక్రమం

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**



నవంబర్ 3 న సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరగతలపెట్టిన వన సమారాధన కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని ప్రచారం లో భా గంగా ఈ రోజు టీఎన్జీవో నెలకొండ పల్లి యూనిట్ కమిటి అద్వర్యంలో కూసు మంచి, నెల కొండపల్లి, ముది గొండ మండలలో గల ఖజానా కార్యాలయం, ఎంపీడీవో ఆఫీస్ ,ఎంఆర్ఓ ఆఫీస్, PHC ఆఫీవ్ లో గోడ పత్రిక ఆవిష్కరించి ఉద్యోగులకి అందరికి కరపత్రాలని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనిట్ నాయకులు బి అవినాష్, ఎ రవి కుమార్, విజయ్, చలపతి, అనురాధ, మమత కుమారి, శివ, అది నారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్యోగుల అందరూ కలసి విజయవంతం చేసి ఐక్యత చాటాలని కోరారు.